




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 17 నవంబర్ 2025


# కార్తీక వనసమారాధనల్లో పొంగులేటి సందడి

- సామాజిక ఐక్యతే అభివృద్ధికి మూలం : మంత్రి





**సత్తుపల్లి/కొత్తగూడెం : సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని సత్తుపల్లి, కొత్తగూడెం ప్రాంతాలలో పలు సామాజిక వర్గాలు నిర్వహించిన కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా సత్తుపల్లి పట్టణంలోని గౌరీగూడెంలో ఉన్న మామిడి తోటలో జరిగిన రెడ్డి వారి కార్తీక మాస వనసమారాధనలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా

2లో

# కమ్మవారి కష్టం ప్రపంచం గుర్తించిన విలువ





**ఖమ్మం (సూర్య బ్యూరో):** కార్తీక మాస సందర్భంగా కమ్మ మహా జన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చేరుకూరి వారి మామిడితోటలో నిర్వహించిన వనసమారాధన కార్యక్రమం సందడిగా జరిగింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో కుటుంబాలు తరలివచ్చి పూజలు, వనభోజనాల్లో పాల్గొని కార్యక్రమానికి విశేష స్పందన చూపించారు. మామిడితోట మధ్య ప్రత్యేకంగా అలంకరించిన పూజా మండపం, దీపాలతో తీర్చిదిద్దిన దేవాలయ వాతావరణం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్మ కులం ఎక్కడ ఉన్నా అక్కడ అభివృద్ధి జరుగుతుందని, కృషి, నిబద్ధత, పట్టుదల వల్లే అన్ని రంగాల్లో కమ్మవారు గుర్తింపు పొందుతున్నారని అన్నారు. వ్యవసా యాన్ని పునాది చేసుకుని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలపరిచిన వర్గం కమ్మ వారేనని గుర్తుచేశారు. గ్రామీణాభివృద్ధి, సాగు విస్తరణ, సామాజిక సేవల్లో కమ్మ సంఘాలు చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని తెలిపారు.ఎంఎల్సీ తాతా మధు మాట్లాడుతూ వ్యవసాయం నుంచి ఐటీ వరకు ప్రతి రంగంలో కమ్మవారి ముద్ర స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రపంచంలోని

2లో

## స్పెషల్ లోక్ అదాలత్ ద్వారా 5838 కేసులు పరిస్కారం: పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** జిల్లావ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 5838 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 92 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 5838 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -605, ఈ పెట్టి కేసులు -2583, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు -2650, సైబర్ కేసులు -195 పరిష్కరించడం ద్వారా 92,45,636/- రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు.రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నుల పండువగా ఆకుతోట వారి వివాహ వేడుక

-ఆత్మీయులు, అతిరథమహారధుల రాకతో మురిసిన కళ్యాణ వేదిక.

-మిథిలా నగరాన్ని తలపించిన శ్రీ కన్వెన్షన్ లో ఒక్కటైన అన్వేష్ విధిత దంపతులు.

- ఆకుతోట ఆదినారాయణ ఇంట వెల్లివిరిసిన ఆనంద హరివిల్లు



**హైదరాబాద్/ ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్, రామచంద్రాపురం( పటాన్ చెర్వు) "శ్రీ కన్వెన్షన్" సెంటర్ లో ఆకుతోట ఆదినారాయణ, అరుణ దంపతుల ప్రథమ పుత్రుడు చి!! అన్వేషణ, సునీల్ రెడ్డి -భారతీ దంపతుల కుమార్తె చి!! విధిత ల వివాహ వేడుక అంగరంగ వైభవంగా శ్రీ కన్వర్షన్ లో జరిగింది. ఇరు కుటుంబాల పెద్దలు, బంధుమిత్రులు, ఆత్మీయులు , అతిరథమహారధుల తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.రాజ్యసభ సభ్యులు మరియు బీఆర్ఎస్ పార్టీ

2లో

## నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారం పూర్తి చేయాలి...

-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

-తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు కారణాలతో రిపోర్ట్ ఉండాలి

-కామేపల్లి, సింగరేణి మండల తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

2లో



**ఖమ్మం (సూర్య బ్యూరో):** నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కామేపల్లి, సింగరేణి మండలాల తహసిల్దార్ కార్యాలయాలను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి మండలంలో తిరస్కరించిన దరఖాస్తులు, దానికి గల కారణాలను

# కార్తీక వనసమారాధనల్లో పొంగులేటి సందడి





మొదటిపేజీ తరువాయి

మంత్రి ప్రసంగిస్తూ... కార్తీక వనసమారాధనలు మనసంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను, కుటుంబ బంధాల అనురాగాన్ని దృఢపరుస్తాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేసినప్పుడే ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా సత్తుపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం నిర్వహించిన వనసమారాధన కార్యక్రమంలోనూ మంత్రి ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. అనంతరం మంత్రి కొత్తగూడెం రైటర్ బస్తీలో ఆర్యవైశ్య సంఘం నిర్వహించిన కార్తీక మాస వనసమారాధనలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

అక్కడి నుంచి లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం మామిడి తోటకు వెళ్లి అక్కడ జరిగిన రెడ్డి సంఘం వనసమారాధన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అందరితో కలిసి భోజనం చేశారు. మంత్రి పర్యటన సందర్భంగా ఈ ఈ ప్రాంతాలన్నింటా సందడి వాతావరణం నెలకొంది.

# కమ్మవారి కష్టం ప్రపంచం గుర్తించిన విలువ








మొదటిపేజీ తరువాయి

ఏ దేశానికెళ్లినా కమ్మవారు ఎదిగి తమ ప్రతిభను చాటుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. కష్టం అనేది కమ్మ కుల లక్షణమని, అదే ఈ వర్గాన్ని ముందుకు నడిపే శక్తి అని పేర్కొన్నారు. యువత చరిత్రను తెలుసుకుని సమాజాభివృద్ధిలో బాధ్యతగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమానికి మాజీ ఎంఎల్సీ పొట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, %స్త్రశీ% రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. వనసమారాధనలో సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన రుద్రాభిషేకం, దీపారాధన, వనపూజలు పాల్గొన్న వారిని ఆకట్టుకున్నాయి. కుటుంబసభ్యులు కలిసి పూజలు చేయడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పిల్లల కోసం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల కోలాటాలు, హరతులు కార్యక్రమానికి మరింత అందాన్ని తెచ్చాయి. పాల్గొన్నవారందరికీ సంఘం తరఫున వనభోజనం అందించారు. వనసమారాధన కార్యక్రమంలో కమ్మ మహాజన సంఘం అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్ణాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, డా. పోతినేని భూమేశ్వర్‌రావు, కోలేటి నవీన్, తాళ్ళూరి మురలీకృష్ణ, బండి రవికుమార్ తదితర సంఘ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### -ఐదుగురి పై కేసు నమోదు

### -రూ.23500 నగదు, 3సెల్ ఫోన్లు, బైక్ స్వాధీనం

### .....కారేపల్లి ఎస్ఐ గోపి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పేకాట ఆడుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు కారేపల్లి మండలంలోని సూర్యా తండా గ్రామ శివారులో పేకాట స్థావరంపై కారేపల్లి పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించడం జరిగిందని కారేపల్లి ఎస్సై గోపి తెలిపారు. పేకాట ఆడుతున్న వారి నుంచి



రూ. 23500 నగదు, మూడు సెల్ ఫోన్లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న వారిలో ఇద్దరు పరార్ కాగా ముగ్గురిని పోలీసులు అదుపు లోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. పేకాట ఆడుతున్న వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది ఓంకార్, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారం పూర్తి చేయాలి...

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

మొదటిపేజీ తరువాయి

తెలియజేస్తూ నివేదిక అందించాలని తహసిల్దార్ లను ఆదేశించారు. ర్యాండెంగా తిరస్కరించిన దరఖాస్తులను క్రాస్ చెక్ చేయడం జరుగు తుందని, అనవసరంగా రెవెన్యూ సదస్సు దరఖాస్తులు తిరస్కరించినట్లు గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను వేగంగా పరిష్కరి ంచడంతో పాటు ఆమోదించిన దరఖాస్తుల వివరాలను పూర్తిస్థాయిలో భూ భారతి పోర్టల్ లో 100 శాతం అప్ డేట్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సాదా బైనమా దరఖాస్తులను ఎటువంటి తప్పిదాలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలిం చాలని అన్నారు. సాదా బైనమా దరఖాస్తులలో ఏదైనా అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా తహశీల్దార్లు సుధాకర్, రమేష్, నాయబ్ తహసీల్దార్ షఫీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా ఆకుతోట వారి వివాహ వేడుక

మొదటిపేజీ తరువాయి

పార్లమెంటు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ , సమాచార హక్కు రాష్ట్ర కమిషనర్ శ్రీ పివి శ్రీనివాసరావు- సృజన దంపతులు, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, సోదరుడు వద్దిరాజు కిషన్, డాక్టర్ వెంకట్, డాక్టర్ గంగుల గంగాభవాని, శ్రీ కవిత విద్యాసంస్థల చైర్మన్ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ శ్రీమతి విజయలక్ష్మి, యువ పారిశ్రామికవేత్త మోనిస్ కవిత, ముదిగొండ మాజీ జడ్పిటిసి సభ్యులు పసుపులేటి దేవేందర్, మాజీ ఎంపీపీ లక్ష్మి, జిల్లా ప్రముఖులు ఆకుల గాంధీ, నల్లమల వెంకటేశ్వరావు, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ ఉస రఘు , ప్రముఖులు సుధీర్ సార్, టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, టెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ, రాష్ట్ర నాయకులు రమేష్ హజారే ( మాజీ సీఎం బిసీపీఆర్వో), యోగానంద్ (యోగి ), నవీన్, మేకల కళ్యాణ్ చక్రవర్తి, జేఎన్టీయూ సీనియర్ ప్రొఫెసర్ సాగర్, ప్రముఖ పాత్రికేయులు, చిత్రా రవి బొల్లం శ్రీనివాస్ , టీ న్యూస్ సాంబ శివరావు, వెలుగు ప్రశాంత్ రెడ్డి, రాజకీయ నేతలు, విద్యావేత్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు .ఇక, ఈనెల 17వ తేదిన, అనగా సోమవారం సాయంత్రం ఏడు గంటల నుంచి ఆకుతోట వారి వివాహ రిసెప్షన్ వేడుక, ఖమ్మం ఎస్.ఆర్ గార్డెన్ లో జరుగనుంది. చి! అన్వేష్ విధితల వివాహ రిసెప్షన్ కు హాజరై, నవ దంపతులను ఆశీర్వదించవలసినదిగా ఆకుతోట ఆదినారాయణ, అరుణ దంపతులు ఆత్మీయ ఆహ్వానం పలుకుతున్నారు.

# వలీమా.. ముబారక్..

### -ఎస్బీటీ కళాశాల చైర్మెన్ అర్జె సి కృష్ణ బ్లెస్సింగ్స్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం నగరానికి చెందిన యువ వ్యాపార వేత్త షేక్.జావిద్ వలీమా వేడుకకు ప్రముఖ విద్యావేత్త ఎస్బిఐ టి, ఆర్ జె సి కళాశాలల అధినేత బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ హాజరై నూతన వరుడు మహమ్మద్ జావిద్ ను ఆశీర్వదించారు. ఆదివారం ఖమ్మం నగరంలోని ఈ ఆర్ ఆర్ రిసార్ట్స్ లో జరిగిన ఈ వేడుకలో ఆర్ జె సి కృష్ణ వెంట ప్రముఖ జర్నలిస్టులు షేక్. జానీపాషా, సంతోష్ చక్రవర్తి, జావిద్ కుటుంబ సభ్యులు ఆశిక్, స్నేహితులు చక్రవర్తి తదితరులున్నారు..

# ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ మోసాలు: పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సైబర్ మోసగాళ్లు నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్స్, వెబ్ సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెబుతూ పెట్టుబడిదారులను ఆకర్షించి మోసం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. కొత్త కంపెనీ లేదా ప్రసిద్ధ సంస్థ పేరు మీద IPO (Initial Public Offering) వస్తుందంటూ…తక్కువ ధరలో షేర్లు అందుబాటులో ఉన్నాయని,"త్వరగా షేర్లు తీసుకుంటే ఎక్కువ లాభం వస్తుంది" అంటూ వాట్సాప్. టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇమెయిల్ ద్వారా లింక్ పంపుతూ.. మోసపూరిత వాగ్దానాలతో చేసి డబ్బు బదిలీ చేయించుకుని మోసం చేశారని పలు ఫిర్యాదులు వస్తున్నాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

**మోసం జరిగే విధానం**

మోసగాళ్లు పెద్ద కంపెనీ IPO వచ్చిందని నమ్మదగిన ప్రకటనలు, నకిలీ వెబ్ సైట్ లు సృష్టిస్తారు. ఆ లింక్ లేదా ఫారమ్ ద్వారా బ్యాంక్ అకౌంట్ వివరాలు, Aadhaar, PAN లేదా UPI ద్వారా చెల్లింపులు చేయమని చెబుతారు. డబ్బు బదిలీ చేసిన తర్వాత మోసగాళ్లు వెబ్ సైట్ మూసేసి మాయం అవుతారు.కొన్నిసార్లు నకిలీ షేర్ సర్టిఫికేట్లు లేదా రసీదులు కూడా పంపి మోసం చేస్తారు.

**జాగ్రత్త సూచనలు**

IPO పెట్టుబడి పెట్టే ముందు SEBI లేదా NSE/BSE అధికారిక వెబ్ సైట్లో లో ఆ కంపెనీ నిజంగా IPO నమోదు అయిందో లేదో ధృవీకరించుకోవాలి.సోషల్ మీడియా లేదా వ్యక్తిగత మెసేజ్ ల ద్వారా వచ్చిన IPO ఆఫర్లను నమ్మవద్దు.ఎవరైనా ముందుగా "అడ్వాన్స్ పేమెంట్" లేదా "రిజిస్ట్రేషన్ ఫీజు" అడిగితే డబ్బు పంపవద్దు.

**నకిలీ ట్రేడింగ్ ప్లాట్ ఫామ్ మోసం**

తక్కువ పెట్టుబడితో లాభాలు వస్తాయని సోషల్ మీడియా, యూట్యూబ్ వీడియోలు, వాట్సాప్ గ్రూపులు లేదా టెలిగ్రామ్ ఛానెల్ ల ద్వారా "రోజుకు వేలల్లో లాభం", "100% రిటర్న్" అంటూ ప్రకటనలు చేస్తారు.మొదట యాప్ లేదా వెబ్ సైట్లో రిజిస్టర్ చేయమని చెబుతారు.చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టగానే కొంత లాభం చూపించి నమ్మకం కలిగిస్తారు.

ఆ తరువాత పెద్ద పెట్టుబడి పెట్టమని ప్రోత్సహిస్తారు.విత్ డ్రా చేయాలంటే "ట్యాక్స్", "సర్వీస్ చార్జ్" పేరుతో డబ్బు అడుగుతారు.చివరికి వెబ్ సైట్ లేదా యాప్ యాక్సెస్ నిలిపివేసి, డబ్బుతో మాయమవు తారు.ట్రేడింగ్ యాప్ లేదా వెబ్ సైట్ SEBI లేదా RBI వద్ద రిజిస్టర్ అయిందా అని తప్పనిసరిగా చెక్ చేయండి."గ్యారంటీడ్ రిటర్న్స్", "డబుల్ మనీ" అని చెప్పేవారిని నమ్మకండి.సోషల్ మీడియా ద్వారా వచ్చే నకిలీ యాప్స్ లేదా వెబ్ సైట్ లను ఉపయోగించకండి. ఎవరైనా వీడియో కాల్, వాట్సాప్ లేదా మెసేజ్ ద్వారా పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేస్తే వెంటనే కాల్ కట్ చేసి పిర్యాదు చేయండి.

# మున్నూరు కాపుల వన సమారాధనలో శెట్టి





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
ఏన్కూర్ మండలం మున్నూరు కాపు వన సమారాధన చాలా ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు మరియు సీనియర్ మున్నూరు కాపు నాయకులు కనకం జనార్దన్ పాల్గొని మాట్లాడుతూ చాలా ఉత్సాహపూరిత వాతావరణంలో మున్నూరు కాపులంత ఏకమయ్యి ఐక్యతతో స్నేహ భావంతో మెలగడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని అన్నారు.. ఈ కార్యక్రమానికి ఏన్కూర్ మండలం అధ్యక్షులు కొవ్వూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, శెట్టిపల్లి వెంకటే శ్వరరావు, కాసిన్ని శ్రీనివాస రావు, ఆవుల నర్సయ్య, తోట రామ చంద్రయ్య, పిన్ని వెంకట నారాయణ, పేలప్రోలు వరశంకర ప్రసాద్, ముదిగొండ నరసింహారావు, సైదులు, పాశం నరసింహారావు మరియు మున్నూరు కాపు ఏన్కూర్ మండల సోదరులు-సోదరీమణులు పాల్గొన్నారు..

## థర్డ్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన త్రివేణి స్కూల్ P.E.T శ్యాంసింగ్‌ను

# ఘనంగా సత్కరించిన NCC కల్నల్ అధికారులు




**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
మహారాష్ట్రలోని నాగపూర్ జిల్లాలోని కాంప్టి పట్టణంలో ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీలో NCC PRCN కోర్సు పూర్తి చేసి థర్డ్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన త్రివేణి స్కూల్ పిఈటి శ్యామ్ సింగ్‌ను నిన్న జరిగిన విశిష్ట పదోన్నతి కార్యక్రమం లో సత్కరించడం జరిగింది. సీనియర్ అధికారులు, సహచరులు, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు హాజరైన ఈ కార్యక్రమం శ్యామ్ సింగ్ యొక్క ఆదర్శవంతమైన NCC కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించింది. సైనిక సంప్రదాయం మరియు గర్వంతో నిండిన ఈ వేడుకలో, శ్యామ్ సింగ్ అధికారికంగా వారి ర్యాంక్ చిహ్నాన్ని ధరించారు. ర్యాంక్‌ను 11(T) BN కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్‌కె. బద్ర గారు మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవ్ గారు గర్వంగా అందచేశారు .తమపై ఉంచిన నమ్మకానికి శ్యామ్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు మరియు దేశానికి అత్యంత అంకితభావంతో సేవ చేయాలనే వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు. "ఎక్కువ బాధ్యతను అప్పగించడం చాలా గౌరవంగా ఉంది" అని శ్యామ్ సింగ్ అన్నారు. ఈ సత్కారం గురించి శ్యాంసింగ్ మాట్లాడుతూ "నా ఉన్నతాధికారులు, స్కూల్ యాజమాన్యం, సహచరులు మరియు కుటుంబ సభ్యుల మద్దతుకు నేను చాలా కృతజ్ఞుడను మరియు భారత సైన్యం యొక్క గౌరవనీయమైన సంప్రదాయాలు మరియు లక్ష్యాలకు తోడ్పడటం కొనసాగించాలని నేను ఎదురుచూస్తున్నాను అని తెలియజేశారు. NCC% థర్డ్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన శ్యాంు త్రివేణి స్కూల్లో జరిగిన ఒక కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేందర్ చౌదరి గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు గారు సి ఆర్ ఓ మురళీకృష్ణ గారు వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న గారు మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ ఎంప్లాయిస్ వనసమారాధనోత్సవం







**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
: శివునికి ఎంతో ప్రీతిపాత్రమైన కార్తీక మాస వనభోజనాల సందర్భంగా విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరంలోని చెరుకూరి మామిడి తోటలో వన సమారాధనోత్సవం ఆటపాటలు సాస్కృతిక కార్యక్రమాలతో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఉదయం వనదేవతకు పూజలు చేసి ఉసిరి చెట్టు వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు దోనోజు పరిపూర్ణాచారి ఆధ్వర్యంలో శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు చేసి విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమం నిర్వాహకులు విశ్వనాథులు పాపాచారి, కన్నోజు గురుబ్రహ్మం, రామడుగు ఆదిశేషు, కన్నోజు సువర్ణ ప్రసాద్, పమ్మి వెంకటేశ్వర్లరావు, వజ్రాల కిరీటీచారి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను మెమొంటో అందజేసి శాలువాలతో సన్మానించారు. మహిళలు, చిన్నారులకు నిర్వహించిన ఆటల పోటీలు, సాంస్కృతి కార్యక్రమాలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల విశిష్టతను తెలియజేశారు. విశ్వబ్రాహ్మలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుండి తమవంతుగా ప్రయత్నించాలన్నారు.

## జర్నలిస్ట్ జనార్ధనాచారిని సన్మానించిన విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కార్తీక మాసం పురస్కరించుకొని విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చెరుకూరి గార్డెన్ లో కార్తీక వనసమారదన జరిగింది. ఈ సందర్భంగా పత్రికా రంగంలో చేసిన కృషిని గుర్తించి నంచర్ల జనార్దనాచారి దంపతులను మెమొంటోతో శా లువా కప్పి ఘనంగా సన్మానించారు. గత 25 సంవత్సరాలుగా పత్రికా రంగంలో కృషికి గాను సన్మానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## మార్కర్ యూనియన్ ఎన్నికలు నేడు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**
ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ ఇప్పుడున్న పాలకవర్గం రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కొత్త పాలకవర్గం సభ్యులను ఎన్నుకునేందుకు 17వ తారీకు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకి ఎలక్షన్లు ఉన్నాయి. ప్రతి ఒక్కరు వచ్చి ఓటు వినియోగించుకోవాలి. సోమవారం రోజు కార్తీక మాస వనభోజనాలు ఉన్నాయి అందరూ వచ్చి పాల్గొనగలరు. ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ గౌరవ సలహాదారు నరేంద్ర గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేంద్ర

సూర్య
www.suryaa.com
సోమవారం 17 నవంబర్ 2025

# కురుములకు సామాజిక చైతన్యం చాలా అవసరం

**-చిన్నం మల్లేశం కురుమ**
**-వనసమరాధనకు కదిలిన కురుములు**
**-ఆటపాటతో అలరించిన చిన్నారులు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
కురుమలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో ఎదగాలంటే కేవలం విద్యతో మాత్రమే సాధ్యపడుతుందని కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్న మల్లేశం కురుమ, మాయర గంగయ్య అన్నారు. పెనుబల్లి మండలంలోని గంగదేవిపాడు గ్రామంలో గల కురుమ కులస్తులు ఆదివారం వనస్థం రాధా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తిక మాసాన్ని పురస్కరించుకొని వనభోజనాల కోసం గ్రామం లో ఉన్న కురుమలు ఐక్యంగా అడవి ప్రాంతానికి చేరుకొని వంట వార్పు కార్యక్రమాన్ని సహపత్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా వన సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కురుమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పగడాల మధు, విద్యా కమిటీ చైర్మన్ నర్రి మారయ్య హాజరై ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో చిన్నం మల్లేశం,నర్రి మారయ్య మాట్లాడుతూ అన్ని రంగాలలో కురుమలు చైనా వెనుకబడి ఉన్నారని వ్యవసాయం చేసేవారు, కూలి పని చేసేవారు వారి కుటుంబ హార్దిక ఇబ్బందులు బట్టి ఉంటుందని తమ పిల్లలను మంచిగా చదివిస్తే ఉన్నతమైన సాయికి ఎదిగితేనే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పిల్లల విద్య కోసం రాష్ట్ర కురుమ సంఘం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పై చదువులు నిమిత్తం ఆర్థిక సాయం కూడా అందిస్తుదని తెలుపుతూ గతంలో విద్యార్థిని,విద్యార్థులను ఉన్నత విద్య కోసం ప్రోత్సహించిన విధానాన్ని గురించి వివరిస్తూ సభ్యత నమోదు కార్యక్రమాలు చేసుకోవాలని కోరారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామానికి చెందిన కుల పెద్ద (రాజు) మాయర సూర్యనారాయణ దేవర బీరయ్య(పతాని)నకు సభ్యత రుసుము రసీదును అధ్యక్షుల చేతుల మీదుగా అందించారు. వన సమారాధనా కార్యక్రమంలో ఆటపాటలతో చిన్నారులు అలరించారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘ కుల పెద్దలు జడల నరసింహ రావు, స్థానిక వెంకటరామయ్య, రాంబాబు, ఎలగా కృష్ణ, వెంకటేశ్వర్లు, మాయ కృష్ణ,వెంకన్న స్థానిక వనజ బన్నె లక్ష్మి మాయ కృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సామినేని హంతకుల తేల్చేవరకూ పోరాటం

**-19న కాంగ్రెస్, బీజేపేతర పక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం**
**-ప్రజాస్వామ్యవాదులతో కలిసి నిరసన కార్యక్రమాలు**
**-పోలీసు కార్యాలయాల ముట్టడికి కార్యాచరణ**
**- డిప్యూటీ సీఎం భట్టీ ఒత్తిడి మేరకే విచారణలో జాప్యం**
**-సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు**




**ఖమ్మం , సూర్య ప్రతినిధి:**
సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, రైతుసంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్ష, కార్యదర్శి, చింతకాని మండలం పాతర్లపాడుకు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య జరిగి నేటికీ 17 రోజులు అవుతున్నా దోషులను తేల్చటంలో పోలీసుశాఖ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉద్యమ కార్యాచరణ చేపడుతామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు తెలిపారు. 19వ తేదీన కాంగ్రెస్, బీజేపీతర అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. దీనికి ప్రజాస్వామ్య, ప్రజాతంత్రవాదులతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యను ఇలా వదిలే ప్రసక్తే లేదని, నేరస్తులను అరెస్టు చేసే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు. అధికార పార్టీ ఒత్తిడి, ముఖ్యంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, ఉపముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క ఒత్తిడి మేరకే విచారణలో జాప్యం జరుగు తోందని ఆరోపించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడారు. సామినేని హత్య కేసు విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి తలగ్గి ఎంక్వైరీని ఇలాగే జాప్యం చేస్తే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అఖిలపక్షాలు, ప్రజాస్వామ్యవాదులతో కలిసి పోలీస్ స్టేషన్లను ముట్టడిస్తామని ప్రకటించారు.

**కనిపించే నేరస్తులను వదిలి కానరాని వారికోసం అన్వేషణ**

సామినేని కేసు విషయంలో పోలీసు విచారణ కనిపించే నేరస్తులను వదిలి కానరాని వారికోసం అన్వేషణలా సాగుతోందని పోతినేని అన్నారు. హత్య జరిగిన రోజే నేరస్తులు ఫలానా వాళ్లని రామారావు సతీమణి స్వరాజ్యం ఫిర్యాదు చేశారని తెలిపారు. గ్రామానికి చెందిన ఐదుగురు ఈ హత్యా నిందితుల్లో ఉన్నారని ఆమె పిటిషన్ ఇచ్చినా పోలీసులు దానిని పూర్తిగా పక్కన పెట్టేసి.. రామారావుకు కుటుంబ సమస్యలు ఏమున్నాయి? ఆయనకు పార్టీలో అంతర్గత సమస్యలు ఏమైనా ఉన్నాయా? ఆర్థిక సమస్యలు ఏమున్నాయి?.... రామారావు కుమారులు, కుమార్తె, మనవళ్లు, మనవరాళ్లు వాళ్లు చదువుకున్న కాలేజీలు, ఆ కళాశాలల్లో వారికి శత్రువులు ఎవరున్నారు? అని పోలీసులు విచారిస్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నేరస్తులు ఫలానా వాళ్లు అంటే వాళ్లను విచారించకపోగా, హత్య జరిగిన రోజు ఆ గ్రామ, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ప్రెస్మీట్లు పెట్టి ఏ తప్పుడు ఆరోపణలైతే చేశారో ఆ ప్రచారాలకు అనుగుణంగా పోలీసు విచారణ సాగుతోందన్నారు. ఇలా ఎన్ని రోజులు పోలీసు విచారణ సాగించినా దోషులు తేలే పరిస్థితి లేదన్నారు. ఇదీ రాజకీయ హత్య అంటే పోలీసు కమిషనర్ ఏమాత్రం సహించలేని పరిస్థితి కనిపిస్తోందన్నారు. జిల్లా అత్యున్నతమైన పోలీసు అధికారే ఇలా ఉన్నారంటే ఏ మేరకు అధికార పార్టీ ఒత్తిడి పనిచేస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. ఈ హత్య వెనుక పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉందని ఎవరంటే... వారిపైనే పోలీసు కేసులు నమోదు చేస్తామని సీపీ హెచ్చరించటం సరైన పద్ధతి కాదన్నారు. ఈ రూపంలో విచారణ కొనసాగితే సభ్యసమాజం, ప్రజాస్వామ్యం ఏమవుతుందని ప్రశ్నించారు. తాము చేసిన నేరాన్ని తప్పించుకోవటం కోసం చేసే ప్రచారాన్ని నమ్మి విచారణ సాగిస్తే దోషులను ఎప్పటికీ పట్టుకోలేదని తాము సీపీకి సూచించినట్లు తెలిపారు. ఇప్పటికీ విచారించే పద్ధతిలో మార్పురాలేదన్నారు. తాము పాతర్లపాడు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పెడదామని భావించే వ్యక్తిని, తమ పార్టీ పూర్తికాలం కార్యకర్తను, తమ పార్టీకి చెందిన రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేశు విచారణకు రమ్మని మధిర సీఐ ఫోన్ చేయటాన్ని బట్టి విచారణ ఎంత పక్కదోవ పట్టేలా వెళ్తుందో అర్థం చేసుకోవచ్చని విశ్లేషించారు.

**నేరస్తుల అరెస్ట్ చేసేదాకా ఉద్యమం**

ఈ సమస్యను ఇలా వదలకుండా నేరస్తులను అరెస్ట్ చేసే దాకా ఉద్యమించాలని నిర్ణయించుకున్నామని సుదర్శన్రావు అన్నారు. దీనిలో భాగంగానే 19న రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఆందోళనలు, పోలీసు కార్యాలయాల ముట్టడి వంటి కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు.

అజాతశత్రువు, మచ్చలేని మనిషి రామారావు హత్యపై సమాజమంతా స్పందించాలన్నారు. ఈ హత్యాకాండను నిరసిస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళనలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, రాష్ట్ర సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తమకు నకిలీ విత్తనాలు అంటగట్టారు...

**-మాకు న్యాయం చేయాలి...రైతులు వేడుకోలు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





తమకు నకిలీ విత్తనాలు అంటగట్టారని... తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు వ్యవసాయాధికారులను ఆశ్రయించారు.వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని బోదులబండ గ్రామానికి చెందిన కుక్క వీరమ్మ,కుక్క గురవయ్య, కుక్క చంద్రయ్య లు మొత్తం 15 ఎకరాలలో వరి సాగు చేశారు.వరి విత్తనాలను సూర్యాపేట జిల్లా,కోదాడ లోని ఓ దుకాణం వద్ద 21 విత్తన ఫ్యాకెట్ల ను కొనుగోలు చేశారు.దుబ్బు కట్టలేదు... వరి గింజ పూర్తిగా పాలు పోసుకోలేదు. ఎకరానికి కనీసం 10 బస్తాలు కూడ దిగుబడి వచ్చే పరిస్థితి లేదు...ఈ విషయం పై సంబంధిత డీలర్ ద్వారా కంపెనీ కి ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని ఆరోపించారు.ఈ విషయం పై బాధిత రైతులు వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు స్థానిక ఏఈవో అవినాష్ ఆదివారం క్షేత్రస్థాయిలో వరి పంటను పరిశీలించారు. నివేదికను అధికారులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ... తమకు కల్తీ విత్తనాలు అందించి మోసం చేశారని...తమకు న్యాయం చేయాలని వేడుకొన్నారు. మోసంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## అభ్యుదయ సాహిత్యంతో సమాజ మార్పు

**-కవులు సామాజిక సమస్యలపై స్పందించాలి**
**-అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవిఎల్**



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
సమాజ మార్పుకు, చైతన్యానికి కవులు, కళాకారులు తోడ్పా డాలని అభ్యుదయ సాహిత్యంతో సమాజ ంలో మార్పు తథ్యమని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవిఎల్ తెలిపారు. కవులు సామాజిక సమస్యలపై స్పందిస్తూ రచనలు చేయాలని, మారిన పరిస్థితుల్లో అభ్యుదయ సాహిత్య అవసరం పెరుగుతుందన్నారు. అభ్యుదయ రచయితల సమావేశం ఆదివారం స్థాని గిరిప్రసాద్ భవన్లో లెనిన్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కెవిఎల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలోనూ, సాయుధ తెలంగాణ పోరాట కాలంలోనూ వెలువడికా సాహిత్యం దేశ ప్రజలను జాగృతం చేసింది. పాటలు అనేక ఉద్యమాలకు ప్రేరణగా నిలిచాయి. ముఖ్యంగా ప్రజలను మేల్కొలిపే పాటలు, కథలు, కవితలు, విధి నాటకాలు మరింతగా వెలువడాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో బండి యాదగిరి అలపించిన బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండ్లో వస్తావు కొడకో నైజాం సర్కారోడా అన్న పాట యావత్ తెలంగాణ ప్రజలన కార్యోన్ముఖులను చేసిందని కెవిఎల్ తెలిపారు. ఆధునిక యుగంలో డిజిటల్ వ్యవస్థపై నేటి తరం ఆధారపడిన పాటకు ప్రజా సాహిత్యానికి పదును తగ్గలేదు. ప్రజా సాహిత్యం విరివిగా వెలువడితే అందుకా అనుగుణంగా కళారూపాలు పుట్టుకొస్తాయని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కెవిఎల్ కోరారు. సిపిఐ –శతాబ్ది ఉత్సవ ముగింపు సంబ ంరాలు డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలు నేటి పరిస్థితులపై అభ్యుదయ రచయితల నుండి రచనలను ఆహ్వానిస్తుందని ఆయన తెలిపారు. చైతన్యగుమ్మంగా వామపక్ష ఉద్యమ పురిటి గడ్డగా పేరొందిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కవులు, సాహిత్యవేత్తలు సమకాలీన పరిస్థితులపై స్పందించి రచనలు చేయాలని ఆ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామన్నారు. అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో సెమినార్లు, సదస్సులు నిర్వహిస్తున్నట్లు కెవిఎల్ తెలిపారు. ఈ సమావేశంలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లెర్ల వీరస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, కవులు రౌతు రవి, కన్నెకంటి వెంకటయ్య, నిధి, కాంతేశ్వరరావు,గోపిశెట్టి వెంకటేశ్వర్లరావు, ఆంజనేయులు, భారతి, శైలజ తదితరులు పాల్గొనగా శింగు నర్సింహారావు ఆహుతులను వేదికపైకి ఆహ్వానించి లక్ష్యాన్ని వివరించారు.

# వివిధ గ్రామాలలో వన సమారాధన సందడి

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్




మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం వన సమారాధన సందడి నెల కొంది. అప్పలనరసింహ పురం లో వన భోజనాల కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.అంతా కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎత్తిపోతుల పథకం ఛైర్మన్ యలగాల భూషయ్య. మీరయ్య,రామారావు, మాజీ సర్పంచ్ యలగాల పద్మ,గోపాలరావు, రామయ్య,యం.వెంకట్ తదితరులు పాల్గొన్నారు. వనాలలో ఆటా,పాటలతో సందడి చేశారు. నేలకొండపల్లి,భైరవునిపల్లి, తదితర గ్రామాలలో వన భోజన కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## - రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

## - కామేపల్లి ఎస్సై శ్రీకాంత్

కామేపల్లిసూర్య మేజర్ న్యూస్



ఆరోగ్యవంతుల రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కా మేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ అన్నా రు. తిరుమల సేవా ఫౌండేషన్ ఛైర్మన్ చల్లా తిరుమల్ రావు జన్మదిన సందర్భంగా ముచ్చర్లలో రక్తదాన శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. శిబిరంలో 35 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చల్లా తిరుమలరావు మాట్లాడుతూ సకాలంలో రక్తం లభించక తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులు ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తామంతా వారందరికీ అండగా ఉన్నామంటూ యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుమల కొండ నాగరాజు, ప్రధాన కార్యదర్శి చల్లా సాయికుమార్, నాయకులు మల్లెంపాటి శ్రీనివాసరావు, కోలా లక్ష్మీనారాయణ, వేముల వెంకటనారాయణ, రాయల వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలవకుంట్ల కవిత వైరా రాక - జగదీష్

వైరా సూర్య ఆర్ సి ::





ప్రజా సమస్యల పరిష్కార గొంతుకై రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ, కలవకుంట్ల కవిత సోమవారం వైరా రానున్నారు. తెలంగాణ ఉద్యమకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు జగదీష్ (డేవిడ్ రాజు) ఆహ్వానం మేరకు ఆమె వస్తున్నారు. తెలంగాణ ఉద్యమకారుల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైరా క్రాస్ రోడ్డు ఆడిటోరియం వద్ద జరిగే సదస్సులో పాల్గొంటారు. ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రభుత్వానికి వివరిస్తారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, జాగృతి బాధ్యులు కిషన్ నాయక్ పాల్గొంటారు. ప్రజలు, మహిళలు, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని, సమస్యలను తెలియజేయాలని అన్నారు. వైరా పట్టణంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని తమ సమస్యలను రాతపూర్వకంగా వివరించాలని జగదీష్ తెలియజేశారు. ఆదివారం టి. యు. ఎస్. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో అప్పం సుధాకర్ ఎస్.కె పాషా, ముత్యాల రాజు, దారా వెంకటేశ్వర్లు,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లైట్ వెయిట్ జ్యువలరీ షో ను ఆవిష్కరించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ లో లైట్ వెయిట్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ను ఖమ్మం లో ప్రారంభించారు . ఈ షో నవంబర్ 15 నుండి నవంబర్ 24 వరకు ప్రదర్శించబడుతుంది.మన ఖమ్మం ప్రజల కోసం ప్రత్యేకంగా మగువల అందాన్ని మరింత మైమరిపించే లైట్ వెయిట్ గోల్డ్ అండ్ డైమండ్స్ ను శ్రీకాయ్స్ జ్యువలరీ కలెక్షన్స్ ను మన ముంగిట తీసుకొచ్చారు . ఆధునిక సమకాలీన పరిస్థితుల సారాంశాన్ని సంగ్రహించి , అత్యుత్తమ నాణ్యతతో రూపొందించబడిన సున్నితమైన క్లిష్టమైన డిజైన్లతో తయారు చేసిన ఆభరణాలను ప్రదర్శిస్తుందీ 'లైట్ వెయిట్ జ్యువలరీ షో' . సొగసైన గొలుసులు అందమైన రాజల నుండి సున్నితమైన ఉంగరాల వరకు లభించే సేకరణలు , తక్కువ అలంకరణతో కాంతివంతంగా ప్రకాశవంతంగా ఉండానికి ఇష్టపడే వారి కోసం , ప్రతి సందర్భానికి సరిపోయే ఎంపికలు లభిస్తాయి . ఖచ్చితత్వం సున్నితమైన నైపుణ్యంతో ఆభరణాలు రూపొందించడంలో మలబార్ యొక్క సాటిలేని పనితనానికి నిదర్శనంగా ఈ ప్రదర్శనను పేర్కొనవచ్చు అని అన్నారు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఖమ్మం షో రూమ్ హెడ్ విష్ణు మాట్లాడుతూ ఈ ఈవెంట్ పట్ల తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, "మా సృజనాత్మకత తాజా ఫ్యాషన్ పోకడలను ప్రతిబింబించడమే కాకుండా, మా ప్రత్యేకతను చాటుకునే ఆభరణాలను రూపొందించడంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సామర్థ్యం పట్ల మేము చాలా గర్వపడుతున్నాము అని పేర్కొన్నారు మా వినియోగదారుల విభిన్న ప్రాధాన్యతలకు అనుగుణంగా , సరికొత్త ఆవిష్కరణలతో శ్రేష్ఠమైన ఆభరణాలను అందించడం మా అంకితభావానికి నిదర్శనం . తేలికపాటి ఆభరణాల క్రియేషన్స్ అందం మనోజ్ఞతను అనుభూతి చెందానికి, ఆభరణాల ప్రేమికులను ఆహ్వానిస్తున్నాము" అన్నారు . సొగసు ఆకర్షణీయతను పునర్నిర్వచించే ఈ తేలికపాటి ఆభరణాల ప్రదర్శనలో, అద్భుత శ్రేణి ఆభరణాలను చూసి కస్టమర్లు మంత్రముగ్ధులవుతారు. అన్ని వజ్రాలు కఠినమైన 28 అంతర్గత నాణ్యత పరీక్షలు ఎదుర్కొని, పరీక్షించబడి ధృవీకరించబడినాయి. కాంప్లిమెంటరీ ఇన్సూరెన్స్, గ్యారెంటీ బైబ్యాక్, 100 శాతం మార్పిడి విలువ, జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి సేకరించిన వజ్రాలతో తయారు చేసిన ఆభరణాలు ప్రతి ఒక్కరికీ అందుబాటు ధరల్లో లభిస్తాయి . నాణ్యత , నైపుణ్యం కస్టమర్ల సంతృప్తి విషయంలో నిబద్ధత పాటించే మలబార్ గోల్డ్ డైమండ్స్ , ఆభరణాల ప్రపంచంలో ప్రత్యేకమైన కలకాలం నిలిచిపోయే అత్యుత్తమ్ డిజైన్లను పరిచయం చేయడంలో అగ్రగామిగా కొనసాగుతోంది .మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ గురించి: 1993లో స్థాపించబడిన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్, భారతదేశంలో వైవిధ్యభరితమైన ప్రముఖ వ్యాపార సమ్మేళనం మలబార్ గ్రూప్ యొక్క ప్రధాన సంస్థ. 6.2 బిలియన్ డాలర్ల వార్షిక టర్నోవర్తో, ప్రపంచ వ్యాప్తంగా 6వ అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్ గా స్థానం సంపాదించింది. డెలాయిట్ లగ్జరీ గూడ్స్ వరల్డ్ ర్యాంకింగ్లో 19వ ర్యాంక్ 'సైతం పొందింది. భారతదేశం, మిడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్, %ఖూూ, ఖఖ, వీ , ఖఖ%, కెనడా మరియు ఆస్ట్రేలియా వంటి 14 దేశాలలో కార్యాలయాలు , డిజైన్ కేంద్రాలు , హోల్సేల్ యూనిట్లు మరియు ఫ్యాక్టరీలతో పాటు , 410 షోరూములతో బలమైన రిటైల్ నెట్వర్క్ తో విస్తరించింది.పర్యావరణ , సామాజిక పాలన (ఎన్విరాన్మెంటల్, సోషల్ %డ% గవర్నన్స్ – ఈ ఎస్ జి ) సూత్రాలను కార్పొరేట్ సామాజిక బాధ్యత ( సిఎస్ఆర్ ) అమలు చేయడాన్ని ఒక ప్రాథమిక నిబద్ధతగా పాటిస్తుంది . మలబార్ గ్రూప్ సామాజిక సేవా కార్యక్రమాల్లో సిఎస్ఆర్ ఆరోగ్యం , గృహనిర్మాణం , ఆకలి లేని ప్రపంచం , విద్య , పర్యావరణం మహిళా సాధికారత ముఖ్యాంశాలుగా కొనసాగుతున్నాయి అని అన్నారు . ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ ఎమ్ విష్ణు, అసిస్టెంట్ స్టోర్ హెడ్ నిహాద్ ఎం, స్టోర్ మేనేజర్ కిషన్ రావు, అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ విష్ణు, విజయ్, కస్టమర్ రజిత, శృతి, సఫియా, రుక్షణా, అప్పనా తదితరులు పాల్గొన్నారు .

# టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఏకగ్రీవం

## –చిలుకూరి వీరస్వామి మాదాల ప్రసాద్

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)




టిఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీ అధ్యక్షులుగా చిలుకూరు వీరస్వామి, ప్రధాన కార్యదర్శి మాదాల ప్రసాదరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు రోజులుగా నిర్వహించిన మండల మహాసభను ఆదివారంతో ముగిసింది. సమావేశంలో పలు తీర్మాలను ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారు.పెండింగ్ లో ఉన్న డి ఏ,పిఆర్సి లను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమిటీ ఉపాధ్యక్షులుగా టి రత్నసుశీల దీటి శ్రీనివాస్ రావు, కోశాధికారిగా ఎస్ కె ఖాదర్ కార్యదర్శి పుల్లారావు మొహిద్దీన్, క్రాంతికుమార్,నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఏ సుధాకర్ వ్యవహరించారు.ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షులు చిలుకూరి వీరస్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని గత అనుభవంతో సమస్యలపై పోరాటాలు చేస్తానని అన్నారు .రెండవసారి అధ్యక్షులుగా ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు, ఉపాధ్యాయు లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్ కే రంజాన్ హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఉత్సాహంగా పనిచేయాలని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లోవైరా నాయకులు హనుమంతరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా పారాయణం

## - శ్రీ వాసవి నటరాజ భక్త బృందం వారిచే భజన

వైరా సూర్య ఆర్సి ::



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5 వ వార్డులో సుగ్గలవిజయ్ మాధవి నూతన గృహంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఆదివారం శ్రీ వాసవి నటరాజ భక్త బృందం నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలోభజన కార్యక్రమం నిర్వహించారు. సుగ్గల విజయ్ మాధవి దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు హనుమాన్ చాలీసా పారాయణం జై హనుమాన్ జ్ఞాన గుణ సాగర వల్లివేయడం వలన జీవితంలో స్వాభావిక దివ్యజ్ఞానాన్ని పొందుతారని చెబుతారు ఈ జ్ఞాన సహాయంతో జీవితంలో ప్రతిబింబించిన అనేక సవాళ్లు దాదావు అసాధ్యం అనుకున్న వాటిని సాధించగలుగుతారని 17 హనుమాన్ చాలీసా చేయడం వలన జీవితంలో కోరుకున్న స్థానానికి ఎదగటానికి సహాయపడుతుంది అనేక అడ్డంకులు తొలగిపోతాయి లక్ష్యసాధన సాధించడంలో హనుమాన్ చాలీసా దోహదపడుతుందని పూజారి తెలిపారు చాలీసా లోని ప్రతి దోహతో ముడిపడి జీవులకు అనేక లాభాలు ఉన్నాయని అందువలన హనుమాన్ చాలీసా కు గొప్ప ప్రాముఖ్యత ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ వాసవి నటరాజ మహిళా భక్త బృందం పాల్గొన్నారు అనంతరం తీర్థ ప్రసాదం స్వీకరించారు

# పెన్షనర్ల మహాధర్నా జయప్రదం చేయండి

## -పెన్షనర్లకు ఎస్జిపిఏటి పిలుపు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఉద్యోగ విరమణ చేసిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపులు చేయటంలో నిర్లక్ష్యవైఖరికి నిరసనగా హైదరాబాద్ లో పెన్షనర్లు పెద్దసంఖ్యలో సోమవారం ధర్నాచేస్తున్నారని, ధర్నాలో పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ పెన్షనర్లకు విజ్ఞప్తి చేసారు.గత ఇరవై నెలలుగా ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లు తమకు రావలసిన బకాయిలు కోసం వేయికళ్ళతో ఎదురుచూసినా ఫలితం లేకపోవటం తో పెన్షనర్లు మానసిక ఆందోళన చెందుతున్నట్లు, ఫలితంగా పలువురు పెన్షనర్లు తనువు చాలించారని పుల్లయ్య, రవికుమార్ తెలిపారు.పెన్షనర్ల సమస్యలపై అధికారులకు విన్నవించామని, మంత్రులను కలిసామని, జిల్లా కేంద్రాలలో ఎస్జీపిఏటి ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించామని, అయినప్పటికీ ప్రభుత్వ వైఖరిని పెన్షనర్లు అందరూ ముక్త కంఠంతో నిరశిస్తున్నారని, ఇప్పటికైనా పాలకులు పెన్షనర్ల బకాయిల చెల్లింపులో వైఖరిని మార్చుకొని తక్షణం చెల్లింపులు చేయాలని పుల్లయ్య, రవికుమార్ కోరారు.ఉద్యోగ విరమణ చేసిన వేలాది మంది రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల మనోవేదన, అర్తనాదాలు, మరణవార్తలు జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను మసక బారుస్తున్నాయని,ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు పెన్షనర్ల బకాయిల చెల్లింపుల సమస్య మహా ఉద్యమంగా మారకముందే పరిష్కరించాలని ఎస్జిపిఏటి జిల్లా నాయకులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్ కోరారు.

---

# అట్టహాసంగా విశ్వకర్మ ఉద్యోగుల వన సమారాధన

### -సందడి చేసిన విశ్వకర్మ బంధువులు
### -పారంపర్య వైద్యులు
### - రామడుగు వీరభద్రాచారికి ఘన సన్మానం



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
విశ్వకర్మ ఉద్యోగుల వన సమారాధన అట్టహాసంగా జరిగింది. ఖమ్మం లోని చెరుకూరి వారి తోట లో ఆదివారంవిశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈవేడుకలకు విశ్వకర్మ బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి సందడి చేశారు. తొలుత విశ్వకర్మ భగవానుడి పూజ, మహాశివుడి అభిషేకం అనంతరం విశ్వకర్మ భగవానుడి జండా ఆవిష్కరణ చేశారు.వివిధ రంగాలలో సామాజిక సేవలను నిర్వహిస్తున్న విశ్వకర్మ ప్రముఖులను ఘనంగా సత్కరించారు. దీనిలో భాగంగా ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య వైద్యులువైద్య రామడుగు వీరభద్రాచారి దంపతులను ఘనంగా సన్మానించారు.గత 45 సంవత్సరాలుగా ఆయుర్వేద సిద్ధ హోమి యోపతి ప్రకృతి వైద్యులుగా పలు రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఎందరో రోగులకు వైద్య సేవలను అందిస్తున్నందుకుగాను, ఎందరో ఆత్మహత్య ప్రేరేపితులకు తన ఉచిత కౌన్సిలింగ్ ద్వారా జీవితం పట్ల ప్రతికూలమైన ఆలోచనల నుండి బయటపడేసి, సానుకూలమైన ఆలోచనలను కలిగించి కొత్త జీవితంలోనికి అడుగిడేందుకు కృషి చేస్తున్నందుకు గాను రామభద్ర ఆయుర్వేద మూలికా యోగ పీఠం ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు ఆయుర్వేద ఇమ్యూనిటీ చుక్కల మందు "స్వర్ణ బిందుప్రాసన" చుక్కల మందును ఉచితంగా అందిస్తున్న oదుకు గాను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ బాధ్యులు విశ్వనాధుల పాపాచారి, కన్నోజు గురుబ్రహ్మం, పమ్మి వెంకటేశ్వరరావు, శ్రీ విశ్వ జ్యోతిర్లింగ పీఠం,ఖమ్మం పీఠాధిపతులు బ్రహ్మర్షి రామడుగు నరసింహాచార్య స్వామి, నాగలక్ష్మి , వజ్రాల కిరీటి చారి, రామడుగు ఆదిశేషు, సరికొండ మణిభూషణాచారి, తదితరులు పాల్గొన్నారు.

# కథా చంద్రిక బాల సాహిత్య కథల పుస్తకానికి పెందోట పురస్కారం



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
బాల సాహిత్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్.ఎస్.సి. కాలనీ పదవ తరగతి విద్యార్థిని చిరంజీవి చంద్రిక రాసిన కదా చంద్రిక బాలల కథల పుస్తకానికి గాను శ్రీవాణి సాహిత్య పరిషత్తు పెందోట బాలసాహిత్య పీఠం సిద్దిపేట వారు పురస్కారం అందించారు. ఆదివారం సిద్దిపేటలో జరిగిన బాల సాహిత్య సమ్మేళనంలో పెందోట సాహిత్య పీఠం వారు పదవ తరగతి విద్యార్థిని కుమారి చంద్రిక రాసిన బాల సాహిత్య కథా పుస్తకానికి అవార్డు తో పాటు నగదు బహుమానంతో ఘనంగా సత్కరించారు. తెలంగాణా లో విస్తృతంగా బాల సాహిత్యం వెలువడుతున్న సందర్భంలో చంద్రిక కథల పుస్తకం కి పురస్కారం రావడం ఆనంద దాయకమని బాల సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమ నిర్వాహకులు పెందోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చంద్రిక వాస్తవానికి దగ్గరగా కథలు రాసిందని చేయి తిరిగిన పెద్దలు రాసినట్లుగానే కథలు అద్భుతంగా రాసిందని చంద్రక ను మెచ్చుకున్నారు. ముఖ్య అతిథి గరిపల్లి అశోక్ వాసర వేణి పరశు రాములు మాట్లాడుతూ అందరిని అభినందిస్తూ చిన్నారి చంద్రిక రాసిన



కథలు చాలా అద్భుతంగా ఉన్నాయని కొని యాడారు భవిష్యత్తులో మరిన్ని కథలు రాసి సాహితి చరిత్రలో చంద్రిక తన పేరును లిఖించుకున్నదని తెలిపారు. కథలు రాయడానికి ఎంతగానో ప్రోత్సహించిన చంద్రిక గురువు కోండ్రు బ్రహ్మం ను ప్రత్యేకంగా అభినందించారు.చంద్రిక కు పురస్కారం రావడం ఖమ్మం జిల్లాకు ఎంతో గర్వకారణమని ఖమ్మం జిల్లా బాలసాహితీవేత్తలు , సాహిత్య ప్రియులు పాఠశాల ఉపాధ్యాయులు కొని ఆడారు. చంద్రిక చదువుతున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్.ఎస్సీ కాలనీ ప్రధానోపాధ్యాయులు దుర్గా భవాని చంద్రికను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చంద్రిక ను కథలు రాయడానికి ప్రోత్సహించిన కవి , రచయిత, బాల సాహిత్య వేదిక కన్వీనర్, తెలుగు ఉపాధ్యాయులు కోండ్రు బ్రహ్మం,రాధిక , మేనమామ మహేందర్ రెడ్డి బందు మిత్రులు పాల్గొన్నారు .

# అంగరంగ వైభవంగా శ్రీ దక్ష ప్రజాపతి , శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

### -ఖమ్మం జిల్లా కుమ్మరుల భోజన వన మహొత్సవం.





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం నగరం ఎమ్ వెంకటాయపాలెం సమీపంలోని దరిపల్లి అనంతరాములు గారి మామిడి తోటలో ఖమ్మం జిల్లా కుమ్మరుల కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నరు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల కుల బంధువులు దక్ష ప్రజాపతి శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ వారు నిర్వహించిన కార్తీక సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఆనందోత్సాహాలతో ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడిపి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనభోజన కమిటీ అధ్యక్షులు దరిపల్లి కిరణ్ , ఉపాధ్యక్షులు మొగిలిచర్ల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ళ వెంకటరమణ, శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ బాధ్యులు ప్రోగ్రాం ఆర్గనైజర్ కానుగుల రాధాకృష్ణ ,నాంపల్లి పాపారావు ఇలా సాగరపు ప్రసాద్, కొలిచలం చిరంజీవి కొత్తపల్లి సర్వయ్య, దరిపల్లి భాస్కర్, రాచర్ల రాజు, పోరళ్ల కృష్ణ, గుమ్మిడెల్లి సైదారావు, కానుగుల వేణు, శాతరాజు పల్లి చందు, వరికొల్లు నగేష్, వరికొల్లు లక్ష్మీనారాయణ, సలహాదారులు కొల్లూరి పరుశురాములు, ఎల్ఐసి భద్రయ్య గారు పాల్గొని ముఖ్యఅతిథిగా హాజరైన వనజీవి రామయ్య సతీమణి జానమ్మను సన్మానించారు.



# తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ ముస్లిం ఎం ప్లాయిస్ సర్వీస్ అసోసి యేషన్ సంఘం అధ్య క్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న షేక్. హసన్ యూనియన్ కార్యక్రమలో వ్యక్తిగత కారణాల వల్ల సమయాన్ని కేటాయించడం సాధ్యం కాకపోవడంతో స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకోవడంతో షేక్ సలీం, గౌరవ అధ్యక్షులు, షేక్ హస్సన్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్.డి జిలాని, జనరల్ సెక్రటరీ, ఆధ్వర్యంలో ఈ ఉదయం 11:00 గంటలకు నిర్వహించిన ఈ .సి.సమావేశంలో సభ్యులు ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. సంఘ నియమాలు విధానాల ప్రకారం నిర్వహించిన సభ్యుల సమావేశంలో,అధ్యక్షులుగా ,మహమ్మద్ అస్లాం ఖాన్అసోసియేట్ అధ్యక్షుడు శేక్ యాకుబ్ పాషావైస్ ప్రెసిడెంట్-l మొహమ్మద్ అబ్దుల్ గఫూర్వైస్ ప్రెసిడెంట్-2 షేక్ సొంద ుజాయింట్ సెక్రటరీ, షేక్ జానీ మియాఐటీ సెక్రటరీ ఎండి.యాకుబ్ పాషా ఐటీ కార్యదర్శి శేక్ జానిలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

## ప్రజలు కర్ర కాల్చి వాతపెట్టిన బిఆర్‌ఎస్‌కు బుద్ధి రావడం లేదు



- ఇచ్చిన హామీలన్నీ అమలు జరుపుతున్నాం
- అభివృద్ధి సంక్షమానికి కట్టుబడి ఉన్నాం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

12లో

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 17 నవంబర్ 2025

### కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో
# ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)** జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు.జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు.అదేవిధంగా కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు.ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ నందు తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

### కొన్నారు...
# మూలన పడేశారు




## మున్సిపాలిటీలో యంత్రాల కొనుగోలు మాయాజాలం

- ప్రారంభం కాకుండానే తుప్పుపడుతున్న యంత్రాలు
- లక్షల రూపాయలు దుర్వినియోగం
- పట్టించుకోని ఉన్నతాధికారులు



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)** లక్షల రూపాయల విలువచేసే యంత్రాలను కొన్నారు.కానీ వాటిని కనీసం ఒక్కసారి కూడా వినియోగించకుండానే మూలన పడేసారు ఇదెక్కడో జరిగిందని ఆశర్యపోకండి ఇదంతా జరిగింది మన మణుగూరు మున్సిపాలిటీలోనే...అవును లక్షల రూపాయలను వెచ్చించి మున్సిపాలిటీ అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగంలేని యంత్రాలను కొనుగోలు చేసి ప్రజాధనం దుర్వినియోగం చేశారు.ఒకటి రెండుసార్లు ఉపయోగించిన యంత్రాలు కొన్ని ఉంటే..అసలు ప్రారంభానికి కూడా నోచుకోకుండానే తుప్పు పడుతున్న యంత్రాలు కూడా ఉన్నాయి. ఎన్నో మున్సిపాలిటీలు నిధులు లేక నానా అవస్థలు పడుతుంటే మణుగూరు మున్సిపాలిటీలో మాత్రం లక్షల రూపాయల విలువ చేసే యంత్రాలు మాత్రం సంవత్సరాలుగా వృదాగా పడి ఉన్నాయి. మిగతా 8లో






# కృషి పట్టుదలే విజయానికి సోపానాలు

## జాబ్ మేళా నిరుద్యోగుల పాలిట వరం





- తెలివితేటలు ఎవరి సొత్తు కాదు
- త్వరలో మల్టీఫెక్స్, షాపింగ్ మాల్స్ ఏర్పాటు
- ఎంఎల్ఏ కూనంనేని
- విజయవంతమైన జాబ్ మేళా
- 8500 మంది నిరుద్యోగులు హాజరు
- సుమారు 3వేల మందికి ఉద్యోగ అవకాశాలు

**కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)** కృషి, పట్టుదల, సమయ పాలనను పాటించి చదువులు సాగిస్తే విజయాలు వాటంతటవే వరిస్తాయని, నేటి యువత పెద్ద ఎత్తున చదువులపై శ్రద్ద పెట్టి భవిష్యత్తును బంగారు మయంగా తీర్చుదిద్దుకోవాలని, ఇలాంటి జాబ్మేళాలను సద్వినియోగం చేసుకోని ఉద్యోగాలు సాధించి ఆర్ధిక స్థిరత్వాన్ని పెంపొందించుకోవాలని, ఈ జాబ్మేళా నిరుద్యోగుల పాలిట మిగతా 8లో

### పేటలో రెచ్చిపోతున్న
# మట్టి మాఫియా



**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)** అశ్వారావుపేట మండలంలో ఇటీవలి కాలంలో మట్టి అక్రమ దందా క్రమంగా పెరిగిపోతూ ఇప్పుడు పూర్తిగా నియంత్రణ తప్పిపోయిన స్థితికి చేరింది. అధికారుల కళ్ల ముందే అక్రమ తవ్వకాలు సాగుతుండగా, ప్రజలు మాత్రమే కాదు, పర్యావరణం కూడా తీవ్రమైన ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. అశ్వారావుపేట పరిసరాల్లో భారీగా జరుగుతున్న భవన నిర్మాణాలు, లేఔట్లు, రోడ్డు పనులు ఇవన్నీ మట్టికి డిమాండ్ పెంచాయి. ఈ అవకాశాన్ని మట్టి మాఫియా ఉపయోగించుకుని, రాత్రివేళలే కాకుండా పగటిపూట కూడా చెరువులు,వాగులు,పంట పొలాలు,గ్రామాలకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములు ఇలా ఎక్కడైతే సాధ్యమో అక్కడ మట్టిని తవ్వి లారీలు, ట్రాక్టర్లలో బహిరంగంగా తరలిస్తున్నారు.అక్రమ మట్టి రవాణాతో గ్రామాల్లో రహదారులు బాగా దెబ్బతిన్నాయని తరచూ లారీలు, మిగతా 8లో





# కృషి పట్టుదలే విజయానికి సోపానాలు

(మొదటిపేజీ తరువాయి)

వరమని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి సంస్థ సౌజన్యంతో ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన మెగాజాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. 71 కంపెనీలతో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు సుమారు 8500 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. వలు కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ప్రతిభ కనబరిచిన వారికి అప్పటికప్పుడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నియామక పత్రాలు జారీ చేయడంతో పాటు వివిధ కంపెనీలు 3వేల మందికిపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. దీంతో నిరుద్యోగు కుటుంబాల్లో సంతోషాలు వెల్లు

విరిశాయి. ముందుగా ఎంఎల్ఏ కూనంనేని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సింగరేణి సంస్థ సి అండ్ ఎండి బలరామ్, సింగరేణి డైరెక్టర్ పా గౌతం పోట్రు, ఎస్పి రోహిత్ రాజ్ తో కలిసి జ్యోతి ప్రజల చేశారు. అనంతరం జరిగిన సభలో ఎంఎల్ఏ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకుని ఎందరో నిరుద్యోగులుగా ఉన్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కొత్తగూడెం కేంద్రంగా జాబ్మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.యువత అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని, తెలివితేటలు ఏ ఒక్కరి సొత్తుకాదని, పట్టుదలతో చదివి పైకి ఎదగాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ప్రైవేటు రంగాల్లో ఉన్న అవకాశాలు చేజిక్కించుకుని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఉద్యోగాలు రానివారు నిరుత్సాహానికి గురుకావద్దని, భగత్సంగ్, చేగవేరా, అంబేద్కర్, అబ్రహం లింకన్ వంటివారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. నేడు ఎంతో అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానాన్ని క్రమంగా పెంచుకుంటూ, ఆంగ్లభాషపై పట్టుపెంచుకోవాలని సూచించారు. కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు వస్తుందని, అనుభవం ఎంతో గొప్పదని తెలిపారు. ఓటమి నుంచి నేర్చుకున్న పాఠలాను నెమరు వేసుకుంటూ ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కుతూ ముందుకు సాగిన వారు జీవితంలో ఎలాంటి కష్టాలు వచ్చినప్పటికీ చలించరన్నారు. పుట్టగానే ఎవ్వరూ గొప్పవారు కారని, పేదరికం నేర్పిన పాఠాలను మదిలో పెట్టుకుని ఎదిగేందుకు ప్రయత్నించిన వారే మేధావులని, ప్రస్తుతం మన మధ్యలో ఉన్న ఐఏఎస్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐపిఎస్ ఎస్పి రాహుల్ మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చిన వారే అని, వారు నేడు నమాజంలో ఉన్నతమైన హోదాల్లో ఉన్నారని, అందుకు వారు చేసిన కృషే కారణం అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి జరుగుతుందని, ఎన్నడూ జరగని అభివృద్ధి ఈ రెండేళ్లలో ఈ నియోజకవర్గంలో జరిగిందన్నారు. శిథిలావస్తకు చేరిన బస్టాండ్ ను పూర్తిగా తొలగించి రూ.16 కోట్లతో నూతన భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు.కొత్తగూడెం రూపురేఖలు మార్చేందుకు మల్టిఫెక్సీతో పాటు షాపింగ్ కాంప్లెక్ నిర్మించనున్నామని, తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. అందే విధంగా పోస్టాఫీస్ సెంటర్ నుండి డబుల్ రోడ్ నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. కొత్తగూడెం పట్టణంలో రద్దీని తగ్గించేందుకు రూ400 కోట్లతో బైపాస్ రోడు నిర్మించనున్నామని తెలిపారు. ఇప్పటికే ఎర్త్ యూనివర్సిటీ ఏర్పాటు జరిగిందని, త్వరలో బటి హాబ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాల్వంచ కేటిపిఎస్లో 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు విద్యుత్ కేంద్రాలను త్వరలో నెలకొల్పేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించామని, ఇందుకోసం ఢిల్లీకి చెందిన ఓ సంస్థ ద్వారా సర్వే కూడా చేసినట్లు చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటుకు తీవ్ర కృషి జరుగుతోందని, ఇందుకు కలెక్టర్ తోడ్పాటు మరువలేనిదన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో డయాలిస్ రోగుల సౌకర్యార్థం 20 డయాలిస్ యంత్రాలను అందుబాటులోనికి తెచ్చామని, మౌళిక నదుపాయాల కల్పనతో పాటు ప్రజారోగ్యానికి కూడా పెద్దపీఠ వేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటి నియోజకవర్గాభివృద్ధికి ఎంతగానే సహకరిస్తున్నారని, వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ పేదరికం గొప్ప వరమని, ఆ నేపధ్యం నుండివచ్చి నేను కష్టపడి చదువుకుని జిల్లా కలెక్టర్ స్థాయికి ఎదిగినట్లు చెప్పారు. చదువొక్కటే మనిషి జీవితాన్ని అందంగా మారుస్తుందని, ఆ చదువుని నమ్ముకున్న వారు ఎవ్వరూ చెడిపోలేదన్నారు. ఎస్పి రోహిత్ రాజ్ మాట్లాడుతు యువత జీవితాలు వారి నడవడికమీద ఆధారపడి ఉంటాయని, చదువుకునే రోజుల్లో చదువులపైనే శ్రద్ద పెట్టాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం డైరెక్టర్ పా గౌతం పోట్రు మాట్లాడుతూ యువత ఉద్యోగాలు సాధించి ఉన్నతస్థానాల్లో నిలవాలని, సింగరేణి కార్మికులు సంస్థ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. అనంతరం సిఎం అండ్ ఎండి బలరామ్ నాయక్ మాట్లాడుతూ తాము చుదువుకునే రోజుల్ల ఇన్ని సౌకర్యాలు లేవని, పట్టుదలలే పెట్టుబడిగా కష్టపడి చదివామని, ఇళ్లకు దూరంగా ఉంటూ కాలేకడువులతో పుస్తకాలతో కుస్తీవట్టామని అందుకే నేడు మీముందు సగర్వంగా నిలిచామని తెలిపారు.

**-కారుణ్య ఉద్యోగ నియామక పత్రాల అందజేత**



అనంతరం కారుణ్య నియామకాల్లో భాగంగా 374 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేసారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎక్సే సాబీర్ పాషా, సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం షాలేమ్ రాజు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ (ఏఐటియూసి) గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్కుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, సెంట్రల్ సెక్రెటరి వంగా వెంకట్, కార్పోరేట్ సెక్రెటరీ రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ నాయకులు, ప్రెసిడెంట్ త్యాగరాజన్, వైస్ ప్రెసిడెంట్ రంజాక్, పితాంబరం, ఏఐటియూసి నాయకులు వట్టికొండ మల్లిఖార్జున రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, నలిగంటి శ్రీనివాస్, ఉప్పుశెట్టి రాహుల్, ఫయూమ్, భూక్య ధన్రు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడల్లో సత్తా చాటిన ఏకలవ్య విద్యార్థులు

**గుండాల,**
**సూర్య (మేజర్ న్యూస్)**





నవంబర్ 11 నుండి 15 వరకు ఒడిశాలో జరిగిన ఈఎంఆర్ఐ 4వ జాతీయస్థాయి క్రీడల్లో గుండాల ఏకలవ్య విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి 8 పథకాలను సాధించారు. టైక్వాండో విభాగంలో ఎం సాయి శ్రీ బంగారు పతకం, కె హర్షిత వెండి పతకం, టీ హర్షిత కాంస్య పథకం, కబాడీ విభాగంలో బి అఖిల, జి జ్యోతి కావ్య బంగారు పతకాలు, హై జంప్ విభాగంలో ఈ చందన వెండి పతకం, షాట్ పుట్ విభాగంలో బి ప్రణవి కాంస్య పథకాన్ని సాధించారు. బిర్సా ముండా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఒడిశా ఆదివాసి సంక్షేమ శాఖ మాత్యులు బిర్సా ముండా స్టేడియం ఒడిశాలో వీరికి బహుమతి ప్రధానం చేశారని గుండాల ఏకలవ్య మోడ్రన్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ నితీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విజేతలను ప్రత్యేకంగా అభినందించారు.

# కొన్నారు...మూలన పడేశారు

(మొదటిపేజీ తరువాయి)

మణుగూరు మున్సిపాలిటీలో నిధులు ఉన్న సమయంలో ఏమి చేయాలో అర్ధంకాక ఇష్ట మొచ్చినట్లు నిధులను దుర్వినియోగం చేసేశారు.అప్పటి కమీషనర్ నాగ ప్రసాద్ కొనుగోలు చేసిన యంత్రాలు ఇంకా ప్రారంభానికి కూడా నోచుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రోడ్లను శుభ్రం చేసేందుకు స్వీపింగ్ మిషన్లు కొని

ఒకటి రెండు మాత్రమే వినియోగించి పక్కన పడేసారు.అదే సమయంలో సక్సక్ యంత్ర కాలువల్లో బురదను తీసే యంత్రాన్ని సుమారు రూ 15 లక్షలు పెట్టి కొనుగోలు చేసి వదిలే




శారు. జటాయు అనే మరో యంత్రాన్ని కొనుగోలు చేసి కనీసం ఒక్కసారి కూడా వినియోగించకుండా బయటపడేశారు. ఎందుకు కొన్నారో..ఎందుకు మూలన పడేసారో అని అడిగే నాధుడే కరువయ్యాడు ఉన్నతాధికారులు మణుగూరు మున్సిపాలిటీపై దృష్టి పెట్టినట్లైతే మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశం లేకపోలేదు.

**-మాయమౌతున్న వాహనాలు..?**

మణుగూరు మున్సిపాలిటీలో వినియోగించిన కొన్ని వాహనాలు మాయమైనట్లు విశ్వసనీయ సమాచారం. ఎటువంటి టెండర్లను పిలవకుండానే వాహనాలను అమ్ముకున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.కొన్ని వాహనాలు వినియోగిస్తూనే మరమ్మత్తుల పేరుతో అవి మున్సిపల్ కార్యాలయం వద్దకు తీసుకురాకుండా కొన్ని రోజులు ఎక్కడో ఒకచోట ఉంచి అక్కడి నుండి మాయమౌతున్నట్లు తెలుస్తోంది. ఇదంతా బయటకు రావాలంటే ఉన్నతాధికారులు విచారణ చేపడితే ఇంకొన్ని విషయాలు బయటపడే అవకాశం లేకపోలేదు.



## ఆర్యవైశ్య మహాసభ, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో
# ఘనంగా కార్తీక వనభోజనాలు

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**

ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ, వాసవీక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనాలను ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. రొంపేడు గ్రామంలోని సైదులు మామిడి తోటలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీఎస్పీ చంద్రభానులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసంలో కలివిడిగా ఒక కుటుంబంగా వనసమారాధన నిర్వహించుకోవడం శుభపరిణామం, సంతోషకరం అని అన్నారు. ఒక కుటుంబంలా ఏర్పడి వనసమారాధన నిర్వహించడం వలన బంధాలు, బంధుత్వాలు బలపడుతాయని ఇదే ఐకమత్యంతో అందరం కలిసి ముందుకు సాగితే మనహక్కులను ఆశయాలను సాధించుకోగలమని ఎమ్మెల్యే కనకయ్య తెలియజేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇంచార్జి పొద్దుటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ అశేష జనవాహిని హాజరై ఆర్యవైశ్య కార్తీక వనభోజనాలు విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో ఎమ్మెల్యేకు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపిపి మండల రామహేష్, ఆర్యవైశ్య కార్పోరేషన్ జిల్లా అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరావు, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు అర్వపల్లి రాధాకృష్ణ, యువజన నేత అనుబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలుగురి నాగేష్, వాసవీక్లబ్ అధ్యక్షుడు రవికిరణ్, మాజీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కందె రమేష్, సుబ్బారావు, మధుబాబు, గందే సురేష్, రాజశేఖర్, వాసు, బాల కృష్ణ, సత్య, ఆర్యవైశ్య కులస్తులు, పలువురు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

(మొదటిపేజీ తరువాయి)

తిరగడంతో రహదారులు దుమ్ము, ధూళితో నిండి పరిస్థితి అధ్వానంగా తయారైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం రోడ్డుపై మట్టి రవాణా వాహనాలు రాకపోకలు సాగిస్తున్న క్రమంలో రహదారులు గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చెరువుల్లో అక్రమంగా ఇష్టానుసారం మట్టి తవ్వకాలు చేపట్టడంతో భూగర్భజలాలు తగ్గుతున్నాయని చెరువుల్లో లోతైన తవ్వకాలు వల్ల నీటి నిల్వ తగ్గిందని రైతుల ఆవేదన చెందుతున్నారు. అక్రమ మట్టి దందాను ప్రశ్నించే వారిని కొంతమంది మాఫియా గ్యాంగులు బెదిరిస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.



**అధికారుల చర్యలు ఫైల్ లెవల్ వరకేనా???**

**-రైడ్లు జరిగినా... కేసులు నమోదైనా... చర్యలు శూన్యమా???**

వాస్తవంగా మట్టి మాఫియాకు పెద్దగా భయం లేదు అని స్థానికులు ఆరోపిస్తున్నారు.ట్రాక్టర్లు పట్టుబడినా, కొద్ది గంటల్లోనే మళ్లీ రోడ్ల మీద కనిపిస్తున్నాయని, కొందరు అధికార పార్టీ నాయకుల అండదండలతో మాఫియా రెచ్చిపోతోందనే వాదనలు వినిపిస్తున్నాయి.

**-పర్యావరణానికి ముప్పుగా మారిన మట్టి తవ్వకాలు...**

అక్రమ మట్టి తవ్వకాల వల్ల చెరువుల సహజ రూపం మారుతోంది.పంట పొలాల పక్కన గోతులు ఏర్పడి రైతులకు ప్రమాదం వాటిల్లుతోంది.వర్షపు నీరు నిల్వలు తగ్గిపోవడంతో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి.స్థానిక జీవవైవిధ్యం సైతం దెబ్బతినే స్థాయికి పరిస్థితి దిగజారింది.అక్రమ మట్టి తవ్వకాలకు పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాలి, అధికారులు సమగ్ర దర్యాప్తు చేసి, సంబంధిత వర్గాలపై కఠినంగా చర్యలు తీసుకుంటేనే అశ్వారావుపేట మట్టి దందా తగ్గుతుందనే అభిప్రాయం ప్రజల్లో ఉంది.

# టీకేపీ హైటెక్ కాలనీలో 150 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్ట్

- ప్రారంభించిన సీఎండీ బలరాం

**టేకులపల్లి, సూర్య(మేజర్ న్యూస్)**

సింగరేణి ఇల్లందు ఏరియాలోని టేకులపల్లి హైటెక్ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన 150కిలోవాట్ల రూఫ్‌టాప్ ఆన్‌గ్రిడ్ సోలార్ ప్రాజెక్ట్‌ను సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈ మేరకు చెర్మన్, డైరెక్టర్ పిపికె వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఓపి యల్లి. సూర్యనారాయణలు సోలార్ ప్లాంట్ నిర్మాణం, పనితీరు, ఉత్పత్తి సామర్థ్యం వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి ఇంజనీరింగ్ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిఎండీ రేగళ్లపాడు లైబ్రరీ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ప్రజలతో మాట్లాడి లైబ్రరీ పనులు త్వరగా జరిగేలా చుడాలన్నారు. అదేవిధంగా ఇల్లందు ఏరియా జియం వి.కృష్ణయ్యని సోలార్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన సాంకేతిక అంశాలు, శక్తి ఆదాసామర్థ్యం, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై



విస్తృతంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జియం. ఫైనాన్స్ సుబ్బారావు, ఎస్ఓటుజియం రామస్వామి, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, కెటిసిపిఓ గోవిందరావు, డిజియం పర్సనల్ అజ్మీర తుకారాం, డిజియం సివిల్ రవికుమార్, డిజియం ఐఇడి ప్రభాకర్, డిజియం వర్క్ షాప్ నాగరాజు, ఐఎన్టీయూసీ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణతో
# మాలలకు అన్యాయం

- ఈనెల 23 న రణభేరీ మహాసభ
- రణభేరి సభలో పాల్గొని విజయవంతం చేయండి
- మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రంజిత్ కుమార్ పిలుపు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

ఎస్సి ఏబిసిడి వర్గీకరణలో మాలలు ఇతర ఎస్సి కులాలు అన్యాయానికి గురౌతున్నారని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంద రంజిత్ కుమార్ ఆరోపించారు.ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణతో నష్టపోతున్న మాలల డిమాండ్ లను ప్రభుత్వానికి తెలిపేందుకు ఈ నెల 23 న హైదరాబాద్ సరూర్ నగర్ లో మాలల రణభేరి మహాసభ ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రకటించిన ఎస్సి వర్గీకరణను పునః సమీక్షించుకోవాలన్నారు. ఎస్సి కులాల సరైన ఆధారిత అంశాలు లేకుండా వర్గీకరణ చేయడాన్ని మాలలు పూర్తిగా వ్యతిరేకస్తున్నాయన్నారు. ఎస్సి వర్గీకరణను దేశంలోని వివిధ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ రిజర్వేషన్ తో మాలలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.మాలలకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించేందుకు హైదరాబాద్ సరూర్ నగర్ లోని స్టేడియంలో నిర్వహించిన రణభేరి సభకు గ్రామాల నుంచి మాలలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు.



## మల్లారెడ్డికి నివాళులర్పించిన
# మంత్రి పొంగులేటి..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని రాజపురం గ్రామంలో గత కొన్ని రోజులు క్రితం భీమిరెడ్డి మల్లారెడ్డి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఆదివారం రాష్ట్ర రెవెన్యూ,-గృహ నిర్మాణ–,పౌర సంబంధాల సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ పరామర్శించారు.మల్లారెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అని ధైర్యం చెప్పారు. మల్లారెడ్డి భార్య సమత ఇద్దరి కుమారులను దగ్గరకు తీసుకుని ఒదర్చినారు. ఈ కార్యక్రమంలో భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గణపతి రెడ్డి, దుబాకుల రాము,పర్సా వెంకటేశ్వరరావు ,కట్టా శివ,మల్లెల నరసింహారావు,వేముల రమణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది



- కొల్లి ఫౌండేషన్ అధ్యక్షురాలు కల్పన చౌదరి

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని కొల్లి ఫౌండేషన్ అధ్యక్షురాలు కల్పన చౌదరి అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్లలో కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆమె మాట్లాడారు. మారుమూల గిరిజన ప్రాంతాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇచ్చి వారి ఆర్థిక స్వలంబన దిశగా పయనించేందుకు ఈ శిక్షణ ఎంతో దోహద పడుతుందన్నారు. శిక్షణను పూర్తి చేసిన మహిళలందరికీ కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరి చేతుల మీదుగా సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ ముత్యం, జిల్లా కోఆర్డినేటర్ రూప్లానాయక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అలీషా గొంతుక మూగబోయిందా...?

- మాటలు రాకుండా మౌనంగానే ఉండిపోతుందా...?
- ప్రభుత్వ పాఠశాలలో ఆర్థిక, అంగ బలాలుంటేనే న్యాయం జరుగుతుందా...
- జ్ఞానం లేని పాఠశాల యజమాన్యం
- అలీషాకు న్యాయం జరగాలంటే ఎంఈఓ నివేదికే కీలకం
- అలీషాకు ఇదే పాఠశాలలో రెండోసారి తప్పిన ప్రాణపాయం...

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) కళ్యాణపురం మండల పరిషత్ పాఠశాలలో ముహమ్మద్ అలీషాకు పాఠశాలలో నాలుక అంగుళం మందం తెగిపోయిన సంఘటన పాఠకులకు విధితమే. ఈ సంఘటన ఈ నెల 7వ తేదీన 11 గంటలకు నాలుక తెగినా సాయంత్రం 4గంటల వరకు ఉపాధ్యాయురాలు తల్లి దండ్రులకు సమాచారం ఇవ్వకపోవడంతో ఈ విషయంపై భద్రాచలం సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయగా తక్షణమే మండల విద్యాశాఖ అధికారి కి విచారణ చేయమని సబ్ కలెక్టర్ ఆదేశాలిచ్చారు. ఎంఈఓ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయురాలిని వివరణ కోరగా, సకాలంలో తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకపోవడం మొదటి తప్పుగా క్షమించ మని ఎంఈఓ ద్వారా ఉన్నతాధికారులకు సమాచారం అందించమని ఆమె తెలియజేశారు అని ఎంఈఓ అన్నారు.

### అలీషాకు సరైన వైద్యం అందుతుందా.... భవిష్యత్తులో మాట్లాడగలుగుతుందా...?

ఏడేళ్ల చిన్నారి అలీషా నాలుక అంగుళం మందం తెగిపోయి సుమారు రెండో వారం గడుస్తోన్నా... ఇంత వరకు కోలుకోలేకపోతోంది. ఇంతకీ ఆమెకు సరైన వైద్యం అందిందా లేదా అని అడిగే నాథుడే లేకపాయే. ఆ చిన్నారికి ఆలనా పాలన చూసుకునేందుకు తండ్రి కూడా లేడు. ఎటు వెళ్లినా... ఏదీ చేయాలన్న ఆ చిన్నారి తల్లి ఒక నిరుపేదనే పెద్ద దిక్కు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో చిన్నారికి సరైన సహాయం అందజేసి ఆదుకునే వాడే లేడా అని ఆ తల్లి కుమిలిపోతోంది. చికిత్సలో జాప్యం పెరిగితే మాట్లాడగలుగుతుందో లేదోననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### ఆర్థిక, అంగ బలాలుంటేనే న్యాయం జరుగుతుందా...?


ఒకప్పుడు పాఠశాలలను దేవాలయాలతో సమానంగా చూసేవారు. ఇక్కడ పాఠాలు బోధించే గురువులను దేవునితో సమానంగా కొలిచే వారు. అలాంటిది ఇప్పుడు సోసైటీలో పరపతి, పలుకుబడిని బట్టి ఎలా మర్యాదలు ఇచ్చిపుచ్చుకుంటారో అదే సంస్కృతి ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలో కానవస్తోంది. ఆర్థిక, అంగ బలాలుంటేనే న్యాయం జరుగుతుందనే కాడికి వచ్చింది విద్యా వ్యవస్థ అని చెప్పాలి. అంటే రోజురోజుకు ఎడ్యూకేషన్ సిస్టమ్ కమర్శియల్ గా మారిపోయిందనే చెప్పవచ్చు. ఒక నిరుపేద కుటుంబానికి చెందిన అలీషా నాలుక తెగి సుమారు రెండు వారాల నుంచి అవస్థ పడుతుంటే ఆమెకు న్యాయం చేయాలనే ఇంగిత జ్ఞానం లేని సమాజంలో బతుకుతున్నామని సిగ్గు పడక తప్పదు. ఏదీ ఏమైనా విద్యా వ్యవస్థలో ఇలాంటి నిర్లక్ష్యపు ఉపాధ్యాయులు కొనసాగితే ఆ వ్యవస్థ మొత్తం భ్రష్టు పట్టి పోతుందని పలువురు మేధావులు అభిప్రాయ పడుతున్నారు.

### జ్ఞానం లేని పాఠశాల యజమాన్యం :

తన పాఠశాలలో చిన్నారి అలీషా నాలుక అంగుళం మందం తెగి రక్త స్రావం జరిగి విలపిస్తుంటే ఆ చిన్నారికి వైద్యం చేయించాలి లేదా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలన్న ఇంగిత జ్ఞానం లేని ఉపాధ్యాయురాలిని వెంటనే డిస్మిస్ చేయాలని బాధితురాలి తల్లి, కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఆ చిన్నారికి వైద్యం చేయించకపోగా పైపెచ్చు మందలించి సాయంత్రం వరకు గోప్యంగా ఉంచడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒక వేళ ఆ ఉపాధ్యాయురాలే ఏమైనా కొడితే లేదా నెట్టేస్తే కిందపడిపోయిందా... అందుకే ట్రీట్మెంట్ చేయించ కుండా ఉపాధ్యాయురాలు జంకిందని పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇలాంటి బాధ్యతరాహిత్యం, మానవత్వం లేని ఉపాధ్యాయురాలును తక్షణమే డిస్మిస్ చేసి ఆ అలీషాకు నష్టపరిహారం వసూలు చేసి ఇంకా మానవత్వం మిగిలి ఉందని నిరూపించుకోవాల్సిన బాధ్యత రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులపై ఎంతైనా ఉందని పలువురు విద్యావంతులు తేల్చిచెబుతున్నారు.

### అలీషాకు న్యాయం జరగాలంటే ఎంఈఓ నివేదికే కీలకం :

అలీషా నాలుకకు స్వస్థత చేకూరాలంటే. ఆ చిన్నారి తిరిగి మాట్లాడగలగాలంటే ఎంఈఓ నివేదికే కీలకం



కాబోతోంది. ఎంఈఓ నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా అసలేమీ జరిగిందో... తేట తెల్లం చేస్తే తప్ప ఆ చిన్నారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన వారవుతారని..లేక ఆ ఉపాధ్యాయురాలు ఏమైనా ఎంఈఓతో బేరసారాలు ఆడి తనను తాను కాపాడుకుంటే డబ్బే పరమావధిగా..డబ్బే సమాజాన్ని, న్యాయాన్ని ఏలుతుందని నిరూపణ అవుతుంది. ఏదీ ఏమైనా అలీషాకు న్యాయం జరిపించటంలో ఎంఈఓ ఎటు వైపు మళ్లుతారో... ఆ చిన్నారికి న్యాయం జరిపిస్తారో కాలమే సమాధానం చెబుతుంది. అంతేగాకుండా గతంలో కూడా అలీషా ఇదే ఉపాధ్యాయురాలు నిర్లకక్ష్యానికి ప్రాణపాయ పరిస్థితి నుంచి గట్టేక్కింది.




## ఆర్యవైశ్యులు అందరికీ ఆదర్శంగా ఉండాలి

- ఐక్యంగా ఉంటూ...సమాజ సేవలో ముందుండాలి
- రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు దోసపాటి వెంకటేశ్వరరావు

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

ఆర్యవైశ్యులు అందరికీ ఆదర్శంగా ఉండాలని, ఐక్యంగా ఉంటూ సమాజసేవలో ముందుండాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం మణుగూరు రథంగుట్ట వెన్నెల జలపాతం వద్ద ఆర్యవైశ్య కార్తీక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమానికి ఆయన ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు దారా రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షురాలు పెండ్యాల రోజా లక్ష్మి లతో కలిసి హాజరై మాట్లాడారు.ఆర్య వైశ్యులు సమాజసేవలో ముందున్నారని, వాసవి క్లబ్ నుండి అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిత్యం చేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునారన్నారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ భవిష్యత్తులో ఆర్యవైశ్యులందరూ ఏకతాటి పైకి వచ్చి ఒకరికొకరు సహకారం అందిస్తూ ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండల ఆర్యవైశ్య అధ్యక్ష కార్యదర్శులను, మణుగూరు వాసవి, వనిత వైభవం క్లబ్ అధ్యక్ష కార్యదర్శులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. పిల్లలకు ఆటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దారా రమేష్, ఎలుగూరి నగేశ్ కుమార్, దారా మల్లిఖార్జున రావు, దోసపాటి నాగేశ్వర రావు, నియోజకవర్గ, మండల, పట్టణ ఆర్యవైశ్య ప్రతినిధులు కత్తి రాము, చిత్తలూరి రమేష్, బండారు నరసింహారావు, కడవండి విశ్వనాథ గుప్త, దోసపాటి స్వర్ణ, స్వరాజ్యరావు, కోటగిరి సందీప్, రేపాక వెంకన్న, కేశ రాజేంద్ర ప్రసాద్, గాదంశెట్టి సుబ్రహ్మణ్యం, వందనపు వాసు, చిట్టూరి శేషుబాబు ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**- సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ**

**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

ప్రజాస్వామ్యం లో ఫోర్త్ ఎస్టేట్ గా ప్రసిద్ధి చెందిన పాత్రికేయరంగం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని ఇందులో జర్నలిస్ట్ల పాత్ర కీలకమని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు. నవంబర్ 17 జాతీయ జర్నలిజం దినోత్సవం సందర్భంగా సమాజం లో దీని విశిష్టత ను ఈ పత్రికా ప్రతినిధి కి ఆయన తెలియజేసారు. ఆధునిక ప్రపంచంలో జర్నలిస్టులు శక్తివంతమైన భూమిక పోషిస్తారు. వ్యవస్థలు సక్రమంగా కొనసాగటానికి పారదర్శకత, జవాబుదారితనం అవసరం. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి గా వుంటూ సమస్యల సాధన లో తమ వంతు కృషి చేస్తూ నిరంతరం పాత్రికేయరంగం అలుపెరుగనిపోరాటం చేస్తున్నది. జర్నలిస్టులను మిర్రర్ ఆఫ్ సోసైటీ గా అభివర్ణిస్తారు. కేవలం వార్తలు అందించటమే కాకుండా సమస్యల పరిష్కారం కై వివిధ సూచనలు చేస్తారు. సామాజిక , ఆర్థిక , రాజకీయ , విద్యావిషయక, సాంకేతిక , ఆరోగ్యసంబంధిత, ఇతర అనేక అంశాలను జనసామాన్యానికి అర్థమయ్యే భాష లో చైతన్యపరుస్తారు. ప్రభుత్వం పనితీరు ను వాచ్ డాగ్ గా నిరంతరం జాగరూకత తో పరిశీలిస్తూ అర్హులైన వారికి పథకాలు అందటంలో అత్యంత ప్రముఖ పాత్ర పోషిస్తారు కనుక ఈ రంగాన్ని ఫోర్త్ ఎస్టేట్ గా వ్యవహరిస్తారు.బాధ్యతాయుత పాత్రికేయ రంగం, ఇందులో జర్నలిస్టుల క్రియాశీలత ను ప్రజలకు తెలియజేయటానికి ఈ దినోత్సవం ఉపయోగ పడుతుందని, రానున్న సమాజం లో " జర్నలిజం " ఉజ్వల భవిష్యత్ కలిగి ఉంటుందని ఆకాంక్షించారు.

## 'ఆశ' స్కాలర్ షిప్ గడువు పొడిగింపు

- ముస్లింలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- మైనారిటీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారు అందిస్తున్న "ఆశ" స్కాలర్ షిప్ లకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీ ఈ నెల 30 వరకు పొడిగించడం జరిగిందని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్దులకు రూ.15 వేలు, డిగ్రీ విద్యార్దులకు 75 వేలు, పీజీ విద్యార్దులకు రూ 2లక్షల 50వేలు, ఐఐటి విద్యార్దులకు రూ 2లక్షలు, ఐఐఎం విద్యార్దులకు 5 లక్షలు, వైద్య విద్యార్దులకు రూ 4లక్షల 50వేలు చొప్పున, విదేశాలలో చదువుతున్న వారికి రూ 20 లక్షలు సంవత్సరానికి అందజేయటం జరుగుతుందన్నారు. విద్యార్దులు గత సంవత్సరంలో సాధించిన పరీక్షా ఫలితాల్లో 75 శాతం మార్కులు పొంది, కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షల నుండి 6 లక్షల లోపు కలిగిన భారతీయ విద్యార్దులందరికి ఈ స్కాలర్షిప్ లు పొందటానికి అర్హులన్నారు. అర్హత, ఆసక్తి కల విద్యార్దులు ఈ నెల 15 వ తేదీ లోపు వెబ్ సైట్ లో తమ మార్కుల జాబితా, ఆధార్, ఫీజులు చెల్లించిన రశీదు, ఆదాయ ధ్రువీకరణ పత్రం,



బ్యాంకు పాస్ పుస్తకం, ఫోటోతో ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ముస్లిం విద్యార్థిని, విద్యార్దులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కొరకు 8520860785, 8886934260, నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.



## అయ్యప్ప దీక్షాపరుల ఆర్థిక సాయం

మణుగూరు ఆర్ సి / పినపాక,సూర్య (మేజర్ న్యూస్)

మండలంలోని బయ్యారం గ్రామపంచాయతీ సాయినగర్ కాలనీలో నివసిస్తున్న దోమల లక్ష్మణ్ అనే ఆటో డ్రైవర్ గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబ పరిస్థితులు అనుకూలంగా లేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న పోతురెడ్డిపల్లి నర్సులు గురుస్వామి పీఠం అయ్యప్ప స్వామి దీక్షాపరులు ముందుకు వచ్చారు.ఆదివారం పీఠం తరపున నిరుపేద కుటుంబానికి రూ5000 లను ఆర్థిక సాయం అందించి భరోసాగా నిలిచారు. చికిత్సకు తోడ్పడేలా ఇచ్చిన ఈ సహాయాన్ని లక్ష్మణ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.సామాజిక సేవలో గురుస్వామి పీఠం చూపుతున్న ప్రజాసేవా దృక్పథాన్ని స్థానికులు అభినందించారు.





## జిల్లాలో పలుచోట్ల కార్తీకమాస వనభోజనాలు

- ఎస్కెటీ గ్రూప్స్ ఆధ్వర్యంలో లక్కీ డ్రాలు
- వనభోజనంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం సూర్య(మేజర్ న్యూస్)

కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరులో కార్తీక మాస వనసమారాధన కార్యక్రమంలో భాగంగా ఎస్.కె.టీ గ్రూప్స్ వారి ఎస్.కె.టీ కన్స్ట్రక్షన్స్, ఎస్.కె.టీ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక మాస వన సమారాధన కి హాజరైన మహిళలకు లక్కీ డ్రా నిర్వహించారు. లక్కీడ్రాలో విజేతలైన మహిళలకు మొదటి బహుమతిగా 30 గ్రాముల వెండి, 2వ బహుమతిగా 20 గ్రాముల వెండి, 3వ బహుమతిగా 10 గ్రాముల వెండి బహుకరించారు. ఈ కార్యక్రమం లో హాజరైన మహిళలందరికీ బ్యాగులు అందజేశారు. కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలంలో జరుగుతున్న ఆర్య వైశ్య, కమ్మ, మున్నూరుకాపు కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాల్లో ఎస్.కె.టీ గ్రూప్స్ వారు ఈ లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలందరిని ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొత్తగూడెం శాసన సభ్యులు గౌరవనీయులు కూనంనేని సాంబశివరావు విచ్చేసి విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్య వైశ్య ప్రముఖులు, ఎస్.కె.టీ గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వర రావు , దోసపాటి రాము, దోసపాటి క్రాంతికుమార్ పాల్గొన్నారు.



## మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి భరోసా

-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)

మండల పరిధిలోని రాఘవ పురం గ్రామపంచాయతీ పరిధి లోని కర్రెగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొమరం రామయ్య గత నాలుగో తేదీన అనారోగ్యంతో మృతిచెందగా ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెంటనే ఆ కుటుంబానికి భరోసాగా నిలుస్తూ దశదిన కర్మలకు రూ 5 వేలు నాయకుల చేతుల మీదుగా అందజేపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్, మండల సీనియర్ నాయకులు గొగ్గెల కాంత, ఎస్సీ సెల్ అధ్యక్షులు నులకతాటి శ్రీను, నాయకులు చంద రాంబాబు,కొమరం రామ్మూర్తి,పడిగ రామారావు, యూత్ నాయకులు సుతారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాపు కుల వనభోజన కార్యక్రమం

- మాజీ మంత్రి వనమాను ఘనంగా సన్మానించిన నాయకులు

పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)

పాల్వంచ పట్టణం మరియు మండలంలోని కాపు కులస్తుల వనభోజన కార్యక్రమం మండల పరిధిలోని కేశవాపురం పంచాయితీ హెచ్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఎడవల్లి కృష్ణ, సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, వనమా రాఘవేంద్రరావు,బిజెపి రాష్ట్ర నాయకులు రంగా కిరణ్, దిశనాయుడు, ఎంపీ నాయుడు, తదితరులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాపు సామాజిక వర్గానికి రాజకీయంగా ప్రాధాన్యత లేదని అలాంటి పరిస్థితులు రావడం విచారకర మన్నారు.కాపులంతా ఐక్యంగా ఉంటూ ఇతర కులాలను గౌరవిస్తూ



అభివృద్ధి పథంలో కొనసాగాలని నాయకులంతా పిలుపునిచ్చారు.అనంతరం వనమా వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు నూకల రంగారావు, నూతక్కి గాంధీ, మొదటి శ్రీనివాస్, కొత్తగూడెం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోటి దీపోత్సవం...

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)



స్థానిక నవభారత్, స్పాంజ్ ఐరన్ కాలనీ లో గల శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయం లో కార్తీక మాసం ద్వాదశీ రోజున కోటి దీపోత్సవం కార్యాక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సర్వ దేవభట్ల ఆంజనేయ శర్మ భక్తులచే కారక్రమం నిర్వహించారు. అలాగే కార్తీక మాసం లో స్వామి వారి కళ్యాణ మహోత్సవం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం కూడా నిర్వహించటం జరుగుతుందని తెలియచేశారు. ప్రతీ సోమవారం సాయంత్రం భక్తులకు ఆలయ ప్రాంగణం లో అన్న ప్రసాద వితరణ కూడా జరుపుతున్నట్లు తెలియజేశారు.



### మున్నూరు కాపు కులస్తులు ఐక్యతగా ఉంటూ

## అన్ని రంగాల్లో ముందుండాలి

రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)

మున్నూరు కాపు కులస్తులు ఐక్యతగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుండాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కార్తీకమాస వన సమారాధన సందర్భంగా ఆదివారం పాల్వంచ మున్నూరు కాపు సంక్షేమ సంఘం, భద్రాచలం డివిజన్ కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక మాసం వనభోజనాల కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కులస్తులు అధిక సంఖ్యలో ఉన్నారని, వారు రాజకీయంగా, సామాజికంగా,ఆర్థికంగా, ముందుండాలన్నారు.మున్నూరు కాపు కులస్తులు ఎలాంటి అభిప్రాయ బేధాలు లేకుండా కుల సభ్యుల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమాల్లో కార్తీక వన సమారాధన ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## 19న హైదరాబాదులో జరిగే వర్ధంతిని జయప్రదం చేయండి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)

ఈనెల 19నహైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే చంద్రాపుల్లారెడ్డి వర్ధంతి ని జయప్రదం చేయాలని న్యూ డెమోక్రసీ నాయకులు ఆదివారం టేకులపల్లి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం బద్దు తండ గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ. వెంకటేశ్వర్లు ,మండల సహాయ కార్యదర్శి భూక్య. హర్యలు మాట్లాడారు. చంద్రాపుల్లారెడ్డి రచనల పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుం దని, విప్లవ అభిమానులు, మేధా వులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమం లోపివైఎల్. తెలం గాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, మండల నాయకులు గుగుతోతు. రామ్ చాంద్, ఎట్టి. నరసింహారావు, వెంకట్రాం, బాలు, జార్జి, రాం కొట్టి, కీర్యా, చంద్రచారి ,రాజుతదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

ఈ నెల 23, 24 తేదీలలో మణుగూరులో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం శ్రామిక భవనంలో సిఐటియు సీనియర్ నాయకులు బొల్లం రాజు అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 30 సీఐటీయూ అనుబంధ రంగాల నుండి 400 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారని తెలిపారు. ముఖ్య అతిథులుగా సిఐటియు కేంద్ర కమిటీ కోశాధికారి ఎం సాయిబాబు, తెలంగాణ రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బల్గూరి మధు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. ఈ మహాసభలకు 22 మండలాల నుండి ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. 40 సంవత్సరాల తర్వాత పారిశ్రామిక కేంద్రమైన మణుగూరులో జిల్లా మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని అన్నారు అసంఘటిత రంగ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలకు రూపకల్పనలు చేస్తామన్నారు. సింగరేణి,




భద్రాద్రి పవర్ ప్లాంట్, బిపిఎల్ కంపెనీలలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన ఇవ్వాలని డిమాండ్ తో మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడి, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, ఆశా వర్కర్ల, మిడ్ డే మీల్స్ కార్మికుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించిన సిఐటియు మహాసభలు మణుగూరులో జరగడం విశేషమన్నారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దెల శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సత్ర పల్లి సాంబశివరావు, సిఐటియు మండల కన్వీనర్ కొడిశాల రాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పిట్టల నాగమణి రైతు సంఘం నాయకులు కుంజా రాజు ఇతర కార్మిక సంఘాల నాయకులు కోండ్రు గౌరీ ,శ్యామల , ములకల ఉత్తమ్ , పల్లపు నాగేశ్వరరావు, పసునూరి సంజీవరెడ్డి, ఆర్ శ్రీను, బండారు సారిక, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సింగరేణి సిఎండికి వినతి పత్రం అందజేత

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రమైన టేకులపల్లి లోని సింగరేణి కాలనీలో సింగరేణి సిఎండి బలరాం నాయక్ కు ఇల్లందు ఏరియాలో సింగరేణిభవిష్యత్తు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు.షేక్ యాకుబ్ షావలి ,పాయం వెంకన్న లు వినతి పత్రం అందజేసారు. ఇల్లందు సింగరేణి పూసపెల్లి మైన్ పై అనేక అనుమానాలు ఉన్నాయని ,అది ప్రారంభం కావడం లేదని, పర్మినెంట్ కార్మికుల్ని ,ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారని, ఇల్లందులో సింగరేణి కొనసాగిస్తున్నారా, లేదా ,అనే విషయం తేల్చాలని అడిగినట్లు తెలిపారు. ఇల్లందు జే కే ఓసీలో చనిపోయిన, ఎస్ డి అమీర్ కాంట్రాక్ట్ కార్మికుడు చనిపోయాడని, హెచ్ డి ఎఫ్ సి అకౌంట్ ద్వారా, ఇన్సూరెన్స్ రూ 25 లక్షలు వారి అకౌంట్లో ఉన్నాయని,ఇల్లందుకు సమయం కేటాయించి, ఆ కుటుంబానికి రూ 25 లక్షల అందించాలని చైర్మన్ ను కోరినట్లు తెలిపారు. త్వరలో



ఇల్లందు వస్తానని హామీ ఇచ్చారన్నారు. పూసపల్లి మైన్ కోసం ప్రయత్నం చేస్తున్నామని తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, కె. సారయ్య, ఐ ఎన్ టి యు సి . ఉపాధ్యక్షులు జె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఆపరేషన్ సూర్యనారాయణ , డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఇల్లందు జిఎం. వీసం .కృష్ణయ్య, ఎస్ ఓ రామస్వామి, పిఓ గోవింద్ , పీఎం తుక్కారాం ,డిజిఎం రవికుమార్, జి .వెంకటేశ్వర్లు, ఎస్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఏ టెక్నాలజీ లేని నాడే ఇంజనీర్లుగా వెలసిల్లినది విశ్వబ్రాహ్మణులే

- ఎమ్మెల్యే కూనంనేని

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**

ఏ టెక్నాలజీ లేని నాడే ఇంజనీర్లుగా చలామణి అయినది ఒక్క విశ్వబ్రాహ్మణులు మాత్రమేనని ,అలాగే ఏ పట్టాలు డిగ్రీలు లేకుండానే ప్రపంచ భవిష్యత్తును వర్ణించి, కాలజ్ఞానాన్ని నేటి తరానికి అందించిన ఘనత పోతులూరి వీర బ్రహ్మం అని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కొనియాడారు. ఆదివారం లక్ష్మీదేవిపల్లి మామిడి తోటలో జరిగిన విశ్వబ్రాహ్మణ కార్తిక వన సమారాధనలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కూనంనేని మాట్లాడుతూ ఏ డిగ్రీలు ,పీజీలు లేకుండానే ఆ రోజుల్లోనే గొప్ప గొప్ప శిల్పాలు, గొప్ప గొప్ప మేడలు, మిద్దెలు నిర్మించిన ఆనాటి ఇంజనీర్లుగా రూపొందిన ఘనత విశ్వబ్రాహ్మణులదే అన్నారు. భూమిపై హక్కులు లేని వర్గంగా, శ్రమ పెట్టుబడిగా పెట్టి వెనుకబడిన వర్గాలుగా మిగిలిపోయారని, ప్రభుత్వాలు మీ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. మీ హక్కుల సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు . సిపిఐ శాసనసభ్యుడుగా మీకు నియోజకవర్గంలో ఏ కష్టం వచ్చినా నేను అందుబాటులో ఉంటానని, అలాగే విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీకి ఒక కమ్యూనిటీ హాల్ మంజూరు కి తన వంతు కృషి చేస్తానని సభాముఖంగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కందుకూరి శివప్రసాద్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ, విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి పొన్నూరు ప్రేమ చారి ,వేమన చారి, నవీన్ చారి ,అప్పారావు, నాయకులు కోడూరు నాగేశ్వరరావు ,చిట్టి మల్ల బ్రదర్స్ ,విజయగిరి శ్రీనివాస్ ,రామాచారి, మహిళలు విజయ గిరి రామ, సంఘం పెద్దలు, పాల్గొన్నారు.




# ప్రజలు కర్ర కాల్చి వాతపెట్టిన బిఆర్ఎస్‌కు బుద్ధి రావడం లేదు

- ఇచ్చిన హామీలన్నీ అమలు జరుపుతున్నాం
- అభివృద్ధి సంక్షమానికి కట్టుబడి ఉన్నాం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఇల్లందు ఆర్ సి సూర్య ( మేజర్ న్యూస్)**

జూబ్లీహిల్స్ లో గత రెండు రోజుల క్రితం వెలువడిన ఎన్నికల ఫలితాలలో ప్రజలు టిఆర్ఎస్ కు కర్రు కాల్చి పాత పెట్టినప్పటికీ బుద్ధి రావడం లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నిటిని అమలు జరుపుతామన్నారు.రైతులకు రైతు భరోసా, పండించిన వడ్లపై బోనస్, రైతు భీమా, రైతు బంధు లాంటి అనేక సంక్షేమ పథకాలను రైతుల కోసం ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని ధ్యేయంగా పెట్టుకొని రాష్ట్ర మంత్రివర్గం పనిచేస్తున్నదని, ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి గెలిపించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదం ప్రభుత్వానికి ఉన్నదని, అందులో భాగంగానే సంక్షేమం అభివృద్ధి ఈ రెండింటిని రెండు



కళ్ళలో భావించి ముందుకు వెళ్తున్నామని పొంగులేటి అన్నారు. గతంలో కేటాయించిన ఇందిర ఇండ్ల సంఖ్యను పెంచుతున్నామని, ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇండ్లు ఇస్తామన్నారు. ఇంటి నిర్మాణాలను ప్రారంభించిన లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, దశలవారీగా ప్రతి ఒక్కరికి రూ 5 లక్షలు ప్రభుత్వం నుండి అందుతాయన్నారు. అయితే సభకు ముందు సత్యనారాయణపురం గ్రామంలో వంతెన, రెండో నెంబర్ బస్తీలో మరొక వంతెన కు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో సిసి రోడ్లు, జంక్షన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వ కేంద్రం, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో



మంత్రి వెంట మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బానోతు రాంబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, అనసూర్య, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, ఐ ఎన్ టి యు సి ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, హరి హర క్షేత్రం చైర్మన్ గందే సదానందం, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మండల అధ్యక్షులు పులి సైదులు, పట్టణ అధ్యక్షులు దొడ్డదానియల్, టిపిసిసి ఎస్ కే జానీ, ముస్లిం మైనారిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం, వివిధ మండలాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.




## బూర వెంకమ్మ మరణం
# సిపిఐ పార్టీకి తీరని లోటు

- సిపిఐ జిల్లా నాయకులు మునిగడప
- పార్థివ దేహానికి పూలమా లవేసి ఘనంగా నివాళులు

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)**
రామవరం నేతాజీ బస్తి 16వ డివిజన్ కు చెందిన సీనియర్ సిపిఐ మహిళా నాయకురాలు బూర వెంకమ్మ(93) మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సిపిఐ జిల్లా ప్రతినిధి బృందం జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, మునిగడప పద్మలు నేతాజీ బస్తి లోని బూర వెంకమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూరా ఎంకమ్మ సిపిఐ పార్టీ పట్ల అంకిత భావంతో ఉండేదని ,కార్మిక పండుగ అయిన మేడే వచ్చిందంటే ఎంతో భక్తి శ్రద్ధలతో మేడే ఉత్సవాల్లో పాల్గొనే వారు అన్నారు. ఆ జెండాను స్నానం చేయనీదే ఆ జెండాను తాకరాదని అనేవారని అన్నారు. ఈ విధంగా ఆమెకు ఎర్ర జెండా పట్ల అంచలంచలమైన విశ్వాసం ,అంకితభావం ఉండేదన్నారు. 2025 మే డే జెండాను బూర వెంకమ్మ చేతుల మీదుగా ఎగరవేసిన ఆమె జ్ఞాపకాన్ని గుర్తుకు చేసుకున్నారు. పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వారిలో శాఖ కార్యదర్శులు తోగరు నరేంద్ర కుమార్, ఎస్కే జలీల్, తమ్మనత్తి ,ముద్ద మార్తమ్మ ,సూరినేని రామారావు ,నాయకులు ప్రేమ్ కుమార్, రామ్ రమేష్ ,రామ్ రాజు, పిల్లి భూపతి, లాలు తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్
# యూనివర్సిటీ ఇండక్షన్ ప్రోగ్రాం

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొదటి సంవత్సరం ఈనెల 16వ తారీకు నుండి విద్యార్థిని, విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ, కోఆర్డినేటర్ డాక్టర్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల వసతులు గురించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ యూజీ పరీక్షల విధానం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కోటి దీపోత్సవం...

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** స్థానిక నవభారత్, స్పాంజ్ ఐరన్ కాలనీ లో గల శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయం లో కార్తీక మాసం ద్వాదశీ రోజున కోటి దీపోత్సవం కార్యాక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సర్వ దేవభట్ల ఆంజనేయ శర్మ భక్తులచే కారక్రమం నిర్వహించారు. అలాగే కార్తీక మాసం లో స్వామి వారి కళ్యాణ మహోత్సవం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం కూడా నిర్వహించటం జరుగుతుందని తెలియచేశారు. ప్రతీ సోమవారం సాయంత్రం భక్తులకు ఆలయ ప్రాంగణం లో అన్న ప్రసాద వితరణ కూడా జరుపుతున్నట్లు తెలియజేశారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
మండల పరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మ వారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. కార్తీకమాసం సందర్భంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన



ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, పాలకమండలి ఛైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు ధర్మరాజుల నాగేశ్వరరావు, చెవుగాని పాపారావు పర్యవేక్షించారు.





# అట్టహాసంగా మున్నూరుకాపు కార్తీక వనసమారాధన

- మున్నూరుకాపు భవన నిర్మాణానికి కృషిచేస్తా
- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హామీ

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**
మున్నూరుకాపు కార్తీకమాస వనసమారాధనలో కార్యక్రమాన్ని ఇల్లందు మండలం లలితాపురం సమీపాన గల మామిడి తోటలో ఆదివారం ఉదయం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆటలను నిర్వహించగా పిల్లలు, పెద్దల డాన్స్ పర్ఫామెన్స్, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కార్తీకమాసంలో కలివిడిగా ఒక కుటుంబంగా వనసమారాధన నిర్వహించుకోవడం శుభ పరిణామం అని అన్నారు. ఒక కుటుంబంలా ఏర్పడి వనసమారాధన నిర్వహించడం వలన బంధాలు, బంధుత్వాలు బలపడుతాయని ఇదే ఐక మత్యంతో అందరూ కలిసి ముందుకు సాగితే మనహక్కులను ఆశయాలను సాధించుకోగలమని తెలిపారు. మున్నూరుకాపు భవన నిర్మాణానికి కృషిచేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ నేపథ్యంలో కాపు సంఘం పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ నేత పింగళి నరేష్ మాట్లాడుతూ కార్తీక వనసమారాధన విజయవంతం చేసిన మున్నూరు కాపు కుల బాంధవులు అందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, పేదింటి కాపు కుటుంబాల పిల్లల చదువుకు తమసంఘం అండదండలు అందజేస్తుందని స్పష్టం చేశారు. అనంతరం మున్నూరుకాపు పట్టణ అధ్యక్షులు పింగళి నరేష్ నేతృత్వంలో సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువా కప్పి గజమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్, డీవీ, దిండిగల రాజేందర్, పులిసైదులు, చందు, పలువురు రాజకీయ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నూతన జాక్ ఏర్పాటు

- జాక్ ఛైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**
జిల్లా కేంద్రం లోని సిఈఆర్ క్లబ్ లో జరిగిన లంబాడి గిరిజన సంఘాల జేఏసీ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.జాక్ ఛైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ను లంబాడి సంఘాలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జాక్ ఛైర్మన్ మాట్లాడుతూ జీఓ .3 స్థానంలో కొత్త జిఓ సాధన కోసం,విద్యా ఉద్యోగ రాజకీయ జిల్లా గిరిజన జనాభా ప్రతిపాదికన గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని ,గోర్ బోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలని,జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణం,సేవాలాల్ మందిర నిర్మాణానికి మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని, గిరిజన చట్టాలైన పెసా,1/70, 2006 అటవీ హక్కు చట్టం పగడ్బందీగా అమలుచేయాలని, భద్రాచలం ఆలయ కమిటీ ఛైర్మన్, గిరిజనులకు కేటాయించాలని ,పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయం ఛైర్మన్ స్థానిక గిరిజనులకు కేటాయించాలని జిల్లాలోని షెడ్యూల్ ప్రాంతాల్లో జడ్పీటీసీ జడ్పీ ఛైర్మన్ గిరిజన అభ్యర్థితో భర్తీ చేయాలనే ఉద్దేశంతో గిరిజన లంబాడి సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ పని చేస్తుందని పిలుపునిచ్చారు. జేఏసీ ఛైర్మన్ గా ఎన్నుకున్నందుకు గిరిజన సంఘాల నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు న్యాయవాది ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్, టిటిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శంకర్



నాయక్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు డి.సురేష్ నాయక్, భారతీయ గోర్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు, దుర్గా ప్రసాద్, బోడ లాలు నాయక్, భట్టు జుంకీలాల్, జివిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మూడ్ బాలాజీ నాయక్, ల. వెంకటేశ్వర్లు, లావూరి శ్రీనివాస్ భద్రంగి నాయక్, మోహన్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి రాథోడ్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్, న్యాయవాది ఎల్ రమేష్, పూర్ణ చందర్ నాయక్,బి ఎస్ ఎన్ ఎల్ అసోసియేషన్ సక్రు,టిజిటిటిఎఫ్ శంకర్ నాయక్, కిషన్.మాలు, పండిత్ పరిషత్ యూనియన్ రాంసింగ్,టీపీటీఎఫ్ హరిలాల్, గోర్ సిక్వాడీ శ్రీను,గోర్ సేన నాగేశ్వరరావు,టి తేవా హతీరామ్,సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శీను నాయక్ ,శీను నాయక్, సేవలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు నాయక్, ఎల్ వెంకటేష్,బి. నాగరాజు నాయక్, మహిళా నాయకురాలు నందిని బాయి, గోర్ సీక్ వాడి నాయకులు బొజ్జ నాయక్, శ్రీను నాయక్, వీరన్న నాయక్ , సేవ్య నాయక్, రవి భాస్కర్,మోతీలాల్ ,లచ్చు,హరి నాయక్ తదితరు నాయకులు పాల్గొన్నారు